
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
5
ఆదివారం 16 మార్చి 2025





కమలాకర్‌రావు ఇంటి ఆవరణలో పసుపు తోట

పొదరిల్లు

ఇంటి ఆవరణలోనే తోట

సోదరుల ప్రకృతి వ్యవసాయం

పూలు, పండ్లు, కూరగాయల పెంపకం

ఆహ్లాదంతో పాటు ఆదాయం

గులాబీ, మల్లె, మందార పూల మొక్కల పరిమళం.. పసుపు, యాలకాలు, శ్రీగంధం, ఎర్రచందనం చెట్ల సుగంధం.. జామ, మామిడి, స్టార్‌ఫ్రూట్, దానిమ్మ పండ్ల చెట్లే కాదు.. టమాట, వంకాయ, బీర, పాలకూర, తోటకూర వంటి కూరగాయలు.. ఇంకా ఉల్లి, వెల్లుల్లి, నిమ్మ.. ఇలా 250 రకాలు ఒకే చోట ఉన్నాయి.. అవన్నీ ఎక్కడో ఓ వ్యవసాయ క్షేత్రంలోనివి అనుకుంటే పొరపడినట్లే.. ఇన్ని రకాలను పెంచుతున్నది రెండు గుంటల్లోనే.. అదీ రెండు ఇళ్లల్లోని ఖాళీ స్థలంలో.. ఆ పొదరిళ్లు ఉన్నవి పల్లెల్లో కాదు.. హుస్నాబాద్ పట్టణంలో.. ప్రకృతి ప్రేమికులైన అన్నదమ్ములు లక్ష్మణరావు, కమలాకర్‌రావు తమ ఇళ్లనే తోటగా మార్చేసి ఆహ్లాదంతో పాటు ఆదాయాన్ని పొందుతున్నారు.



లక్ష్మణ్‌రావు ఇంట్లోని బబ్బెర చెట్టు

14 సండే స్పెషల్ Sunday Special



లక్ష్మణ్‌రావు ఇంటి ఆవరణలోని మొక్కలు



కొనసాగుతున్న కాలువ పనులు

తలాపునే మల్లన్నసాగర్ జలాశయం ఉన్నా దుబ్బాక నియోజకవర్గం సాగునీరుకు నోచుకోవడం లేదు. సుమారు లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరందించే మల్లన్నసాగర్ రిజర్వాయర్ కాలువల పనులను అర్ధాంతరంగా వదిలేయడంతో నీరందక నేలతల్లి తల్లడిల్లుతోంది. రిజర్వాయర్ నుంచి కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేసినా చెక్‌డ్యాంలు నిండగా, ఆ నీరు వాగు పరీవాహక ప్రాంతానికే పరిమితమైంది. ప్రధాన కాలువలు, పంట కాలువల నిర్మాణం లేక రైతులకు నిరాశే తప్పడం లేదు. నిర్మించిన కాలువలను అసంపూర్తిగానే వదిలేయడంతో దుబ్బాక ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. దుబ్బాక వ్యవసాయ శాఖ పరిధిలో సుమారు 85 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తే సాగునీరందక ఇప్పటికే 25 శాతం పంట ఎండిపోగా, మరో 25 శాతం ఎండుముఖం పట్టింది.

తలాపునే మల్లన్నసాగర్..

తడి ఎరుగని నేల

సాగునీరు అందక ఎండుతున్న దుబ్బాక నియోజకవర్గం

పంట కాలువలకు మోక్షమేదీ?

పూర్తికాని మైనర్, సబ్ మైనర్ కాలువలు

దుబ్బాక, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : దుబ్బాక నియోజకవర్గంలో కాలువల పనులు అసంపూర్తిగానే మిగిలాయి. దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట మండలాలలు ప్యాకేజీ-12 పరిధిలోకి వస్తాయి. ఇందులో 6-ఆర్ కాలువ పరిధిలో హసన్‌మీరాపూర్, అప్పనపల్లి, చెల్లాపూర్ గ్రామాలు, 4-ఎల్ కాలువ పరిధిలో దుంపలపల్లి, దుబ్బాక, కమ్మర్‌పల్లి, పెద్దచీకోడు, పోతారం గ్రామాలు ఉన్నాయి. మైనర్, సబ్‌మైనర్ కాలువలు నిర్మిస్తే ఈ గ్రామాలతో పాటు మరో పదిహేను గ్రామాలకు లబ్ధి చేకూరుతుంది. రాజన్నసిరిసిల్ల జిల్లాను కూడా కలిపి ఉండే 80 కిలోమీటర్ల 4-ఎల్ కాలువను పూర్తి చేయాల్సి ఉంది. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చొరవతో నియోజకవర్గంలో 21 కిలోమీటర్ల వరకు పూర్తి అయ్యింది. మరో 16 కిలోమీటర్లలో మట్టి కాలువను పూర్తి చేయాల్సి ఉండగా, మరో రెండున్నర కిలోమీటర్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. 6-ఆర్ మల్లన్నసాగర్ నుంచి సిరిసిల్ల జిల్లా నామాపూర్ వరకు 46.6 కిలోమీటర్లు ప్రధాన కాలువ 24.8 కిలోమీటర్ల వరకు తవ్వారు. ఈ కాలువ ద్వారా 66,423 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందనుంది.





కాలువలు పూర్తి కాకపోవడంతో ఎల్-4 నుంచి తాత్కాలిక నీటి మళ్లింపు



చేర్యాపూర్‌లో ట్యాంకర్ ద్వారా నీరందిస్తున్న రైతు

పనులే ప్రారంభం కాని రెండు కాలువలు

తొగుట, మిరుదొడ్డి, దుబ్బాక మండలంలోని గ్రామాలకు నీరందించే 5.6 కిలోమీటర్ల ఎల్-1కాలువ పనులు ఎక్కడివేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉన్నాయి. మరో కాలువ ఎల్-2 ద్వారా బండారుపల్లి, ఎల్లారెడ్డిపేట, ఘనపూర్, గుడికందుల, బుస్సాపూర్, కొండాపూర్, మిరుదొడ్డి, తిమ్మాపూర్, దర్మారం, పెద్దగుండవెల్లి గ్రామాలకు నీరందించనున్నారు. సుమారు 18 కిలోమీటర్ల ఈ ప్రధాన కాలువ ద్వారా 23వేల ఎకరాలకు నీరందుతుంది. ఇప్పటివరకు ఈ కాలువ పనులు ప్రారంభమే కాలేదు. ఆయా గ్రామాలల్లో భూసేకరణ సమస్యతో పాటు, నిధుల లేమితో కాంట్రాక్టర్ పనులను ప్రారంభించేందుకు సుముఖంగా లేరనే ఆరోపణలు వినబడుతున్నాయి.

పశువుల మేతగా పంటలు! 8

ఎత్తిపోతల ద్వారా 17 వేల ఎకరాలకు

మల్లన్నసాగర్ ప్యాకేజీ-12లోని ఇర్కోడు ఎత్తిపోతల ద్వారా దుబ్బాక నియోజకవర్గంలోని ఘనపూర్, గుడికందుల, తిమ్మాపూర్, కొండాపూర్, మిరుదొడ్డి గ్రామాలకు సుమారు 17 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు ప్రతిపాదనలు చేశారు. పనులు ప్రారంభమై 18 కిలోమీటర్ల మెయిన్ పైపులైన్, కొంతమేర సబ్‌లైన్ పూర్తి అయ్యింది. ఇందులో సుమారు 60 శాతం పైపు లైన్ పనులు పూర్తయ్యాయి. ఇంకా

మిగతా 8వ పేజీలో

గజ్వేల్‌లో గడబిడకు చెక్

కాంగ్రెస్ రెండు గ్రూపులను కలిపిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

ఇక నుంచి ఆరోపణలు చేసుకోబోమని ఒప్పందం

ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'



మైనంపల్లి హనుమంతరావుతో నర్సారెడ్డి, బండారు శ్రీకాంత్‌రావు, తదితరులు

గజ్వేల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' ముందుగానే చెప్పింది. చెప్పినట్లుగానే వాళ్లిద్దరూ ఒక్కటయ్యారు. ఈ నెల 11న 'అవును వారు కలిసిపోయారు' పేరిట ప్రచురించిన కథనం అక్షర సత్యమైంది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవ తీసుకుని గజ్వేల్ నియోజకవర్గంలోని అధికార కాంగ్రెస్ పార్టీ గ్రూపులకు చెక్ పెట్టారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ ప్రెసిడెంట్ తూంకుంట నర్సారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు గ్రూపులను ఒక్కతాటిపైకి తీసుకువచ్చి చర్చలు జరిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కొంపల్లిలోని ఓ ఆలయంలో ఇరు గ్రూపులకు చెందిన నాయకులను కూర్చోబెట్టి పసుపు బియ్యం చేతిలో పెట్టి ఒకరిపై ఒకరం మాటలు అనుకోమని, మీడియా ముఖంగా బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయబోమని దేవుడి సాక్షిగా ప్రమాణం చేయించారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కలసి ఉండాలని మైనంపల్లి వారికి సూచించారు. కాగా, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఎఫెక్ట్ ప్రప్రథమంగా గజ్వేల్ నియోజకవర్గంపైనే పడింది. ఆమె ప్రత్యేక ఫోకస్ కారణంగానే ఇద్దరు నాయకులను కలిపేందుకు మైనంపల్లి చొరవ చూపాలని తెలుస్తుంది.

నామినేటెడ్‌పై మరోసారి చర్చ

గజ్వేల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశంపై మరోసారి చర్చిద్దామని మైనంపల్లి హనుమంతరావు ఇరు గ్రూపులకు సూచించినట్లు తెలిసింది. నియోజకవర్గంలోని మార్కెట్, ఆలయ, ఆత్మ కమిటీలతో పాటుగా సుడా పదవులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంతో పాటు రాష్ట్ర కార్యవర్గంలో చోటు అంశాలపై చర్చించనున్నట్లు తెలిసింది. అయితే, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు చైర్మన్ రేసులో ఉండడానికి ఓ న్యాయవాది ముందుకు వస్తున్నట్లు తెలుస్తుంది. డీసీసీ అధ్యక్షుడికి అతి దగ్గరగా ఉండే సదరు న్యాయవాది తనను అభ్యర్థిగా ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు ఆర్థికపరమైన అంశంలోనూ అభ్యర్థులకు ఆసరాగా నిలుస్తానని తన మనసులోని మాటను సమావేశంలో వెల్లడించినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై త్వరలో జరగనున్న భేటిలో చర్చించే అవకాశం ఉందని సమాచారం.

ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన మల్లన్న ఆలయ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

చేర్యాల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఈఎస్‌ఐ, ఈపీఎఫ్ చెల్లించకుండా సొంతానికి వాడుకున్న ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మల్లన్న ఆలయ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కొమురవెల్లి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హైదరాబాద్ హిమాన్స్ సీఆర్‌ఎం సర్వీసెస్ ద్వారా 30 మంది పని చేస్తున్నామని తెలిపారు. ఆలయాధికారులు ప్రతీనెలా ఏజెన్సీకి నిర్ణీత వేతనం అందజేస్తున్నారని, అందుకు ఏజెన్సీ నిర్వాహకుడు పతీ నెలా ప్రభుత్వానికి జీఎస్టీతో పాటు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సంబంధించిన వేతన డబ్బులలో 13శాతం ఈపీఎఫ్, 3.25శాతం ఈఎస్‌ఐ డబ్బు చెల్లించాలని పేర్కొన్నారు. కానీ, 2023 జూలై నుంచి ఇప్పటివరకు 20 నెలల పాటు ఈపీఎఫ్, ఈఎస్‌ఐ జమ చేయలేదని మండిపడ్డారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

మలకంబ విన్యాసం



సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లిలో శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలను చైర్మన్ తడకమడ్ల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మలకంబు విన్యాసాలు, చెక్కభజన ప్రదర్శన ఆకట్టుకున్నది.

-సిద్దిపేట అర్బన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి)

రంజాన్ వేళలు


ఇఫ్తార్: 6:32 (ఆదివారం సాయంత్రం)

సహర్: 5:01 (సోమవారం ఉదయం)

సభాపర్వం

100 శాతం రుణమాఫీ, భరోసా ఇచ్చినట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తా

- అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ధ్వజం



చేర్యాల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం గొప్పగా చెప్పిన రైతుభరోసా, రుణమాఫీ గానీ జనగామ నియోజకవర్గంలోని 127 గ్రామాల్లో ఒక్క గ్రామంలోనైనా 100 శాతం అమలు చేశామని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. అసెంబ్లీలో శనివారం జనగామ ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో 40 రోజులు మాత్రమే దేవాదుల పంపులు నడిపారన్నారు. కొమురవెల్లి మండలం తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు ప్రస్తుతం ప్రభుత్వం నీటిని పంపింగ్ చేయడంలో విఫలమైందన్నారు. తద్వారా భూగర్భజలాలు అడుగంటి గతంలో ఎన్నడూ లేనివిధంగా పంటలు ఎండిపోయాయన్నారు. తపాస్‌పల్లి రిజర్వాయర్ కింద ఆయకట్టే లేకున్నా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నీటిని తరలించుకు వెళ్లారని మండిపడ్డారు. గండిరామారం నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే నీళ్లు తరలించుకుపోయారన్నారు. సక్రమంగా నీటినందించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేవాదుల ఆయకట్టుకు రూ.600 కోట్ల నష్టం వాటిల్లినా చీమకుట్టినట్లు కూడా లేదన్నారు.

భాషపై పట్టు సాధించాలి

విద్యార్థులకు కలెక్టర్ మను చౌదరి సూచన



కంప్యూటర్ బోధన ప్రారంభిస్తున్న కలెక్టర్

చేర్యాల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు భాషపై పట్టు సాధించాలని, భాషలను సంపూర్ణంగా నేర్చుకుంటే భావవ్యక్తీకరణలో సఫలమవుతారని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. కొమురవెల్లి మండలం గురువన్నపేట జడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) బోధనను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జిల్లాలో వ్యాప్తంగా 31 పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. పాఠశాలకు ఐదు కంప్యూటర్లతో పాటు పాఠశాల ప్రహరీ నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, సెక్టోరియల్ అధికారి రామస్వామి, ఏఎస్‌వో భాస్కర్, ఎంపీడీవో వర్మ, ఎంఈవో రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల కోసం అమ్మల ఆవేదన

ఇదే సమావేశంలో జడ్పీహెచ్‌ఎస్ కమిటీ చైర్మన్ అన్నబోయిన బాలమణి, ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్ పుట్ట స్వప్న మాట్లాడారు. అమ్మ ఆదర్శపాఠశాల పథకం ద్వారా జడ్పీహెచ్‌ఎస్‌కు రెండు విడతలలో రూ.7.60లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.7.70లక్షలు నిధులు మంజూరయ్యాయని, తద్వారా తాము నిర్మాణాలు చేశామన్నారు. జడ్పీహెచ్‌ఎస్‌కు సంబంధించిన రూ.4లక్షలు బిల్లుల చెల్లింపులో పీఆర్‌ఏఈ శివ నియమించుకున్న ప్రైవేటు వర్కర్ శ్రీకాంత్‌కు రూ.4వేలు, డీఈ కార్యాలయ సిబ్బంది మాజీద్‌కు రూ.3,500చొప్పున చెల్లించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల పనుల బిల్లుల చెల్లింపులోనూ ఇద్దరు రూ.7వేలు తీసుకున్నారని వివరించారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులోనూ మళ్లీ కమీషన్ ఇస్తేనే చెల్లిస్తామంటూ ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్ మనుచౌదరి ఎదుట వాపోయారు.

ప్రేమించి.. పెళ్లి చేసుకుని హత్య

● ఫిబ్రవరి 14న ఘటన.. మార్చి 1న మృతదేహం గుర్తింపు
● నిందితుడి అరెస్ట్.. రిమాండ్

సిద్దిపేట క్రైం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 1న కుళ్లిన స్థితిలో దొరికిన మహిళ మృతదేహం కేసును సిద్దిపేట పోలీసులు ఛేదించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నవాడే చంపేశాడని తెలుసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపించారు. సిద్దిపేట ఏసీపీ మధు శనివారం కేసు వివరాలను వెల్లడించారు. బీహార్‌కు చెందిన బొలారం హరిజన్ పెయింటర్. అదే ప్రాంతానికి చెందిన బాలిక మనీషను ప్రేమించి, పెళ్లి చేసుకుని ఆమె తల్లిదండ్రులకు తెలియకుండా సిద్దిపేటకు తీసుకువచ్చాడు. ఆదర్శనగర్ వెనుక దక్కల కాలనీలో ఓ గదిలో అద్దెకు ఉండేవారు. హరిజన్‌కు మద్యంతో పాటు ఇతర అలవాట్లు ఉన్నాయి. రోజూ తాగి వచ్చి భార్యను కొట్టేవాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 14న తాగి వచ్చి భార్యతో గొడవ పడ్డాడు. ఆమె తల గోడకు కొట్టి, గొంతు పిసికి చంపేశాడు. తర్వాత శవాన్ని మేర సంఘం భవన సంపులో పడేసి బీహార్‌కు పారిపోయాడు. మార్చి 1న సంపులో గుర్తు తెలియని మహిళ మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో కనిపించగా, మేర సంఘం అధ్యక్షుడు గంగాపురం కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సిద్దిపేట టు టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు శనివారం తన గదిలో ఉన్న సామగ్రి తీసుకుని వెళ్తుండగా, సిద్దిపేట ఇన్‌స్పెక్టర్ ఉపేందర్, ఏఎస్ఐ యాసిన్‌మియా, క్రైమ్ సిబ్బంది యాదగిరి, సుధాకర్‌రెడ్డి, కనకరాజు, ప్రశాంత్‌లు అదుపులోకి తీసుకున్నారు. విచారించగా, భార్యను చంపినట్లు అంగీకరించాడు. నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. చాకచక్యంగా కేసు ఛేదించిన పోలీసులను ఏసీపీ అభినందించారు.


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ మధు


మనీష(ఫైల్)

గురుకులంలో విద్యార్థి ఆత్మహత్యాయత్నం

● రూ. రెండు వందలు ఇవ్వలేదనే..?

దుబ్బాక, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్షీపూర్ గ్రామంలోని జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలల్లో శనివారం తెల్లవారుజామున ఏడో తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడు. దుబ్బాక ఎస్సై గంగరాజు కథనం ప్రకారం.. దౌల్తాబాద్ మండలం గువ్వలేగి గ్రామానికి చెందిన బోయిన స్వామి, స్వప్నల కుమారుడు బోయిని అఖిల్(12) ఆ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. శనివారం తెల్లవారుజామున అఖిల్ బాత్‌రూంలో దుస్తులు ఆరేసే తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. అదే సమయంలో మూత్రవిసర్జనకు వచ్చిన ఇద్దరు విద్యార్థులు గమనించి, బిగ్గరగా అరుస్తూ వాచ్‌మన్ కిషన్ దగ్గరకు వెళ్లారు. అతను వచ్చి వేలాడుతున్న అఖిల్‌కు దింపి, సీపీఆర్ చేశాడు. మొదట దుబ్బాక ఆస్పత్రికి, అక్కడి నుంచి సిద్దిపేట తర్వాత హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అఖిల్ గతంలో నారాయణరావుపేట గురుకులంలో చదువుకున్నారు. అక్కడ ఉండలేక రెండుసార్లు ఇంటికి వచ్చాడు. గత జూన్‌లోనే గురుకులంలో చేరాడు. అఖిల్ తోటి విద్యార్థుల వద్ద స్నాక్స్ అప్పుగా తీసుకున్నాడు. వారికి తిరిగి ఇచ్చేందుకు వారం క్రితం తల్లిదండ్రులకు ఫోన్ చేసి రూ. 200 ఇవ్వాలని అడగగా, శుక్రవారం పంపిస్తామని చెప్పారు. శుక్రవారం తల్లి స్వప్న ఫోన్ చేసి, నాన్న వచ్చి డబ్బులు ఇస్తాడని సముదాయించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. తాను అడిగిన వెంటనే డబ్బులు ఇవ్వలేదని మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం.


చికిత్స పొందుతున్న అఖిల్

లారీ ఢీకొని యువకుడి మృతి

జహీరాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి) : లారీ ఢీకొని యువకుడు మృతిచెందాడు. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ప్రసాద్‌రావు కథనం ప్రకారం కర్ణాటకలోని బస్వకళ్యాన్‌కు చెందిన ప్రదీప్(21) శనివారం తన చెల్లెలు ఆశను పరీక్ష రాసేందుకు కర్ణాటకకు ద్విచక్రవాహనంపై తీసుకెళ్తున్నాడు జహీరాబాద్ మండలం హుగ్గెల్లి చౌరస్తాకు రాగానే వెనుక వైపు నుంచి లారీ బలంగా ఢీకొట్టడంతో ప్రదీప్ అక్కడిక్కడే మృతి చెందాడు. గాయాలైన ఆశను జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్సను నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం బీదర్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.


ప్రదీప్ మృతదేహం

విద్యుదాఘాతంతో యువకుడు..

మునిపల్లి, మార్చి15 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందాడు. మునిపల్లి ఎస్ఐ రాజేష్‌నాయక్ కథనం ప్రకారం మండలంలోని చిన్నచెల్మడ గ్రామానికి చెందిన దూదెకుల అమీరుద్దీన్(30), తక్కడపల్లి గ్రామానికి చెందిన సద్దాం అహ్మద్ తక్కడపల్లి గ్రామ శివారుగలోని వాగులో శనివారం కరెంట్ పెట్టి చేపలు పట్టేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగలడంతో అమీరుద్దీన్ అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


అమీరుద్దీన్ (ఫైల్)

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి..

సదాశివపేట, మార్చి 15: (ఆంధ్రజ్యోతి) : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సదాశివపేట మండలం సురారం గ్రామ శివారులో చోటుచేసుకుంది. సీఐ మహేష్‌కుమార్ గౌడ్ తెలిపిన కథనం ప్రకారం మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన అక్కిం పోశెట్టి (52) భిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడు. కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. అనారోగ్యంతో బాధపడుతున్న పోశెట్టిని శుక్రవారం సాయంత్రం అతడి తమ్ముడు రాములు వైద్యం చేయించి పట్టణంలో ముర్షద్ దర్గా వద్ద వదిలిపెట్టాడు. కాగా, శనివారం సురారం గ్రామ శివారులో ఓ మామిడి తోట వద్ద పోశెట్టి మృతి చెంది కనిపించాడు. కేసు దర్యాప్తులో ఉంది.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

సదాశివపేట, మార్చి 15: (ఆంధ్రజ్యోతి) : తోటి కూలిలతో గొడవ పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం సదాశివపేట పట్టణంలో వెలుగుచూసింది. సీఐ మహేష్‌కుమార్‌గౌడ్ కథనం ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన సంజుకుమార్ (32) స్థానికంగా ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్న జగదీశ్వర్ అనే వ్యక్తి వద్ద కొద్ది రోజులుగా నిత్య కూలీగా పనిచేస్తున్నాడు. శుక్రవారం సంజుకుమార్ తోటి కూలీలతో కలిసి హోలీ ఆడుతూ మద్యం మత్తులో పలువురితో గొడవపడ్డాడు. అలా చేయవద్దని తోటి కూలీలు మందలించగా మనస్థాపానికి గురైన సంజుకుమార్ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. శనివారం ఉదయం 7గంటల సమయంలో తాను పనిచేస్తున్న ప్రాంతానికి కొంత దూరంలో నిర్మానుష్య ప్రదేశంలో ఓ తుమ్మ చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఆత్యహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి వృద్ధురాలు..

మిరుదొడ్డి,మార్చి15(ఆంధ్రజ్యోతి): చెరువులో పడి వృద్ధురాలు మృతిచెందిన సంఘటన శనివారం మిరుదొడ్డిలో చోటుచేసుకుంది. ఎస్ఐ పరశురాములు కథనం ప్రకారం గ్రామానికి చెందిన మద్దెల నర్సవ్వ(80) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. సోమవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన నర్సవ్వ తిరిగిరాలేదు. బంధుమిత్రుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం తెల్లవారుజామున పెద్దచెరువులో ఆమె మృతదేహం లభించింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.


నర్సవ్వ(ఫైల్)

మద్యానికి బానిసై వ్యక్తి..

నర్సాపూర్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ లింగం తెలిపిన వివరాల ప్రకారం ర్సాపూర్ మండలం మహ్మదాబాద్‌కు చెందిన నేరేడు జైపాల్(35) మేస్త్రీగా జీవనం సాగించేవాడు. రెండేళ్లుగా మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా నిత్యం భార్యతో గొడవపడేవాడు. డబ్బుల కోసం వేధిస్తూ ఇవ్వకపోతే చనిపోతానంటూ బెదిరించేవాడు. ఈ క్రమంలో శుక్రవారం మద్యం తాగి ఇంటికి వచ్చిన జైపాల్ స్నానం చేసి బయటికెళ్లి గడ్డిమందు తాగి తిరిగి ఇంటికి వచ్చాడు. వాంతులు చేసుకుంటుండగా గమనించిన భార్య వెంటనే నర్సాపూర్ ఆసుపత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాకులు మృతి

తూప్రాన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కొద్దిరోజులుగా కోళ్లు మృత్యువాత పడుతుండగా, తాజాగా కాకులు చనిపోతున్నాయి. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకటాయపల్లి గ్రామ శివారులో శనివారం కాకులు అస్వస్థతకు గురై చెట్లపై నుంచి కిందపడి మృత్యువాత పడ్డాయి. శనివారం సుమారు 20 కాకుల వరకు మృత్యువాత పడినట్లు గ్రామస్థులు తెలిపారు. కోళ్లకు వస్తున్నట్లుగా కాకులకు సైతం వ్యాధులు వస్తున్నాయని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేశారు. అయితే, అవి ఎండ వేడికి తట్టుకోలేక చనిపోయాయా? లేక వ్యాధితో చనిపోయాయా తెలియరాలేదు.



సండే సెలబ్రిటీ



సినిమా... జీవితం నేర్పిన పాఠాలివే

వెంకట ప్రభు ప్రసాద్... ఈ పేరు అంతగా ఎవరికీ గుర్తుకురాక పోవచ్చు. కానీ 'సప్తగిరి' అనగానే ప్రేక్షకులు వెంటనే గుర్తుపట్టేస్తారు. సప్తగిరి చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి పదిహేనేళ్లు అవుతోంది. ఈ తరం హాస్యనటుల్లో అతి తక్కువ కాలంలోనే ఎక్కువ గుర్తింపు తెచ్చుకున్న సప్తగిరి జీవితంలో ఎవరూ ఊహించని కొన్ని కోణాలున్నాయి. కొంత గ్యాప్ తర్వాత మళ్లీ ఇప్పుడు 'పెళ్లికాని ప్రసాద్' చిత్రంతో హీరోగా వస్తున్న సప్తగిరితో 'నవ్య' ఇంటర్వ్యూ.

» మీరు స్ట్రగుల్ అయ్యే రోజుల్లో ఇబ్బంది పెట్టిన సంఘటనలు ఏవీ లేవా?

మనకు సంబంధం లేకుండా కొంతమంది మనమీద బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నప్పుడు చాలా బాధగా అనిపిస్తుంటుంది. 'వాళ్లను ఎలా తట్టుకోవాలి, ఆ పరిస్థితుల్ని ఎలా అధిగమించాలి?' అని అర్థం కాని రోజులు ఉన్నాయి. కొంతమంది నన్ను డీ గ్రేడ్ చేయాలని చూడడం, అవకాశాలు రాకుండా అడ్డుకోవడం కూడా జరిగింది. "హీరోగా నటిస్తున్నా కమెడియన్ వేషాలు కూడా చేస్తాను" అని ప్రకటించాను. పెద్దలను కలిసి వివరించాను. అయినా దాన్ని కూడా కొందరు చులకన చేసి మాట్లాడారు. నేను పట్టించుకోలేదు. మనం నిజాయితీగా ప్రయత్నాలు చేస్తే దేవుడి అండదండలు తప్పకుండా ఉంటాయని నమ్మాను. అలాగే అడుగులు వేస్తున్నాను.

> "శత్రువులు నా జోలికి రాకుండా ఉంటే చాలు. అదే పదివేలు. నేను ఎదురు తిరిగే వ్యక్తిని కాదు, స్టేట్‌మెంట్లు ఇచ్చే రకాన్ని కూడా కాదు. "నా బతుకు నే బతుకుతాను. నా దారిన నన్ను పోనివ్వండి" అని బతిమాలుకునే మనిషిని నేను."

» హీరో కావాలనే కోరిక మీకెందుకు కలిగింది?

పదేళ్లు కమెడియన్‌గా నటించాను. వైవిధ్యం ఏదీ లేకుండా చేసిన కొన్ని పాత్రలు నాకే విసుగ్గా అనిపించాయి. 'విభిన్న పాత్రలు ఇస్తే అవి కూడా చేయగలను' అనిపించినప్పుడు, ఇతరుల నుంచి అటువంటి అవకాశాలు రానప్పుడు నన్ను నేను ప్రొజెక్ట్ చేసుకోవాలి కనుక హీరోగా నటించాలని అనుకున్నాను. సరిగ్గా అప్పుడే 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', 'సప్తగిరి ఎల్‌ఎల్‌బీ' కథలు దొరికాయి. ఎమోషన్, సెంటిమెంట్ కూడా బాగా పండించగ రావిపూడి కూడా కొండంత అండగా ఉంటాడు.

» అనిల్ రావిపూడి సినిమాల్లో మీకు కనిపించకపోవడానికి కారణం?

మేమిద్దరం మంచి స్నేహితులం. ఆయన సినిమాల్లో నేను లేకపోవడానికి ప్రత్యేకించి కారణాలు ఏవీ లేవు. సందర్భం కుదరలేదు అంతే! అయితే ఆ లోటు కూడా త్వరలోనే తీరుతుంది. నాకు ఓ మంచి పాత్ర ఇవ్వబోతున్నాడు. మరో విషయం ఏమిటంటే 'పెళ్లికాని ప్రసాద్' బిజినెస్ విషయంలో అనిల్ చేస్తున్న సాయం అంతా ఇంతా కాదు. "ఈ సినిమా బాగుంటుంది. మీరు రిలీజ్ చేయాలి" అని శిరీష్ అన్నతో మాట్లాడాడు. స్నేహానికి అంత విలువ ఇచ్చే వ్యక్తి అనిల్ రావిపూడి.

» 'పెళ్లికాని ప్రసాద్' ఎలా ఉంటాడు?

ఇంతకాలం కమెడియన్‌గా నవ్వించాను. 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', 'సప్తగిరి ఎల్‌ఎల్‌బీ' లాంటి మెసేజ్ ఓరియంటెడ్ చిత్రాల్లో హీరోగా నటించాను. మొదటి సినిమాలో పోలీస్, రెండో సినిమాలో లాయర్ పాత్రలు పోషించాను. ఇక ఇప్పుడు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించడం కోసమే చేసిన సినిమా 'పెళ్లికాని ప్రసాద్'. పల్లెటూరులో జరిగే హిలేరియస్ ఎంటర్‌టైనర్ ఇది. అదృష్టవశాత్తూ కంటెంట్ బాగా కుదిరింది. సినిమాలో 54 సీన్లు ఉంటే అందులో 45 సీన్లలో సన్నివేశపరమైన హాస్యం అందరినీ నవ్విస్తుంది.

» హాస్య నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న మీరు ఈ మధ్య తెర మీద తక్కువగా కనిపిస్తున్నారు. కారణం ఏమిటి?

నాకే కాదు పరిశ్రమలోకి వచ్చిన పది, పదిహేనేళ్ల తర్వాత ఎవరికైనా కెరీర్ పరంగా కొంత గ్యాప్ రావడం సహజం. అప్పుడు ఆత్మపరిశీలన చేసుకొని, అడుగు ముందుకు వేస్తే మళ్లీ విజయాలు అందుకోవచ్చు. కెరీర్ పరంగా ఎలా ముందుకు వెళ్లాలా? అనే కొంత అయోమయ పరిస్థితే నా గ్యాప్‌నకు కారణం. రకరకాల కథలు, పాత్రలు నన్ను వెతుక్కుంటూ వస్తున్నాయి కానీ వాటిని 'అంగీకరించాలా? వద్దా?' అనే కన్‌ఫ్యూజన్ వల్లే ఇలా జరిగింది. చేసిన కొన్ని పాత్రలు ఫలితాన్ని ఇవ్వకపోవడం మరో కారణం. అలాగే చేసుకుంటూ పోతే కన్‌ఫ్యూజన్ పెరుగుతుందనిపించింది. అందుకే కొంత విరామం తీసుకొని, రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. నన్ను ఆదరిస్తున్న ప్రేక్షకులను మరికొంత కాలం అలరించాలనే అభిప్రాయంతో తీసుకున్న గ్యాప్ ఇది.

» హీరో పాత్రలు, కామెడీ వేషాలు... ఈ రెండు పడవల ప్రయాణం ఇబ్బందేనా?

ఒక దశలో అలా ఇబ్బంది పడిన మాట వాస్తవం. 'రెండు పడవల ప్రయాణం చేస్తున్నాం. ఎటూ కాకుండా ఉన్నాం. ఇలాగైతే ఎలా?' అని మధనపడిన సందర్భాలు ఉన్నాయి. పరిశ్రమలో నాకు ఎలాంటి నేపథ్యం లేదు కనుక 'ధైర్యంగా నిలబడాలి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి' అని నాకు నేనే చెప్పుకొన్నా. కొంత ఇబ్బంది పడినా చాలా మంచి కథలు వచ్చాయి. వాటిల్లో 'పెళ్లి కాని ప్రసాద్' ఒకటి.

> "ఏ మనిషి జీవితంలోనైనా ఒడుదొడుకులు సహజం. ఆ స్ట్రగుల్ నాకూ ఉంది. ఓపిక, సహనం ఉండాలి. సినిమా జీవితం అదే నాకు నేర్పించింది. ఇక్కడకు వచ్చి పోగొట్టుకున్నది ఏదీ లేదు."

» 'ఇక సినిమా ఫీల్డ్ వద్దు... ఇంటికి వెళ్లిపోదాం' అని ఎప్పుడైనా అనిపించిందా?

ఆ ఏడుకొండలస్వామి దయ వల్ల నాకు ఎప్పుడూ అలా అనిపించలేదు. 'ఏది ఏమైనా ఇక్కడే ఉండాలి, సాధించాలి' అని ఎప్పుడూ అనుకుంటాను. ఇది నాకు ఇష్టమైన రంగం, కష్టపెట్టే రంగం కాదు. ఇక్కడ ఎంత కష్టమైనా చాలా ఇష్టంతో ముందడుగు వేస్తాను. అందుకే 'వెనక్కి తిరిగి వెళ్లిపోదాం' అనే ఆలోచన నాకు ఎప్పుడూ రాలేదు, రాదు కూడా.

లనే పేరు వచ్చింది. అలా నన్ను నేను నిరూపించుకోకపోతే కమెడియన్‌గా కూడా కొనసాగడం కష్టం. 'అరే... సప్తగిరి ఇవి కూడా చెయ్యగలడా? ఇతనిలో ఈ టాలెంట్ కూడా ఉందా?' అనిపించుకోవడం కోసమే హీరోనయ్యాను. కేవలం కమెడియన్ కాదు, మంచి నటుడు కూడా అనిపించుకోవాలనే తాపత్రయంతోనే అప్పుడప్పుడు హీరో వేషాలు వేస్తున్నాను. ఆ రోజు 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', 'సప్తగిరి ఎల్‌ఎల్‌బీ' చిత్రాలతో బీజం వేశాను కనుకే నాకు 'పెళ్లికాని ప్రసాద్' సినిమా వచ్చింది. హీరోగా మరో రెండు సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇన్నాళ్లుగా నేను చేయాలనుకుంటున్న హీరో పాత్ర 'పెళ్లికాని ప్రసాద్' లో దొరికింది. రెగ్యులర్‌గా కనిపించే సప్తగిరి ఇందులో ఉండడు. ఇది వినోదంతో నిండిన సినిమా. ఫ్యామిలీ ఓరియంటెడ్ చిత్రం.



> "'రాజాసాబ్' చిత్రం హాస్యనటుడిగా నన్ను మళ్లీ నిలబెడుతుంది. ప్రభాస్ అన్న పక్కన దాదాపు సినిమా అంతా ఉంటా. 'పెళ్లికాని ప్రసాద్ టీజర్ రిలీజ్ చేసింది ప్రభాస్ అన్నే. సినిమాలో కొన్ని సీన్స్ చూసి ఇష్టపడి "ఈ సినిమాను నేను ప్రమోట్ చేస్తా" అని ముందుకు వచ్చారు. మహారాజు లాంటి మనస్తత్వం ఆయనది."

» హీరోగా నటిస్తున్నప్పుడు మిస్ అయిన వేషాలు ఉన్నాయా?

నేను మిస్సయ్యాను అనడం కంటే 'మిస్ అయ్యేలా చేశారు' అని చెప్పడం బెస్ట్. నా బాధ కూడా అదే!

» అటువంటి పరిస్థితుల్లో మీకు మద్దతుగా ఎవరున్నారు?

దర్శకుడు మారుతి అన్న గురించి మొదట చెప్పాలి. నన్ను సొంత తమ్ముడిలా ఆయన చూస్తాడు. "ఏం పరవాలేదు నేనున్నా" అని ధైర్యం ఇస్తాడు. అలాగే అనిల్

» హీరోగా మీకు తోటి హాస్యనటుల సపోర్ట్ ఎలా ఉంది?

అందరూ బాగా సపోర్ట్ చేస్తున్నారు. 'గిరీ... నువ్వు మళ్లీ విజృంభించాలి. నువ్వు కేవలం కమెడియన్‌వి మాత్రమే కాదు, మంచి నటుడివి" అని చెబుతున్నారు. 'పెళ్లికాని ప్రసాద్' బాగా ఆడాలని కోరుకుంటున్నారు.

» 'పెళ్లి కాని ప్రసాద్' పెళ్లి ఎప్పుడు?

చెబుతా. ఈ సినిమా తర్వాత అన్నీ శుభవార్తలే వింటారు.

● వినాయకరావు

ఇంట్లో ఇంపుగా...

కొన్ని రకాల మొక్కలను ఎండ ఎక్కువగా తగిలే ప్రాంతాల్లోనే కాకుండా ఇంట్లో నీడలో కూడా పెంచుకోవచ్చు. ఇలాంటి మొక్కల వల్ల ఇంటి అందం ఇనుమడిస్తుంది. అలాంటి మొక్కల గురించి.. వాటిని ఎలా అలంకరించుకోవాలో తెలుసుకుందాం..

మొక్కలు ఇవే...

- స్నేక్ ప్లాంట్, స్పైడర్ ప్లాంట్, పీస్ లిల్లీ వంటి మొక్కలకు ఎక్కువ సూర్యరశ్మి అవసరం ఉండదు. అందువల్ల వీటిని నీడలో ఉంచినా బాగా పెరుగుతాయి.
- ఎక్కువ నీళ్లు పోయకపోయినా కొన్ని మొక్కలు పెరుగుతాయి. సక్యులెంట్స్ జాతికి చెందిన ఎఖీవెరియా, లేస్ అలో, జీబ్రా హవోర్తియా మొదలైన మొక్కలు ఈ కోవకు చెందినవి. ఇవి ఇప్పుడు అన్ని నర్సరీలలో దొరుకుతున్నాయి.
- కొబ్బరి మొక్కల జాతికి చెందిన చైనీస్ ఫ్యాన్, సాగో పామ్ వంటి వాటిని బాల్కనీలలో పెట్టుకుంటే బావుంటుంది. వీటికి ఎక్కువ నీళ్లు పోయాల్సిన అవసరం కూడా ఉండదు.



అలంకరణ ఇలా...

- ఇంటి అలంకరణలో మొక్కలకు స్థానం కల్పించాలనుకున్నప్పుడు.. వ్యక్తిగత అభిరుచికి తగినట్టుగా తొట్లు ఎంచుకోవాలి. మట్టి తొట్లకు బదులుగా ఇత్తడి, రాగి లోహపు తొట్లను ఎంచుకుంటే ఆధునికత ఉట్టిపడుతుంది. పింగాణీ తొట్లను ఇష్టపడేవారు లేత రంగులను ఎంచుకోవాలి.
- ఈ మధ్యకాలంలో మొక్కలను అలంకరించుకొనేందుకు వీలుగా స్టాండ్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటిని వాడి మొక్కలను వేర్వేరు ఎత్తుల్లో అమర్చుకోవచ్చు.
- వేర్వేరు ఆకారాల్లో... పరిమాణాల్లో... రంగుల్లో ఉన్న మొక్కలను ఎంచుకుంటే అవి వినూత్నంగా కనిపిస్తాయి. కాబట్టి రెండు మూడు రకాల మొక్కలను ఎంచుకుని వేర్వేరు ప్రదేశాల్లో అలంకరించుకోవాలి.
- గాజు సీసాలు, గ్లాసులు, పాత్రలను కూడా మొక్కల పెంపకానికి వాడుకోవచ్చు. వెదురు బుట్టలు, చేతి సంచులను కూడా మొక్కల పెంపకానికి వాడుకోవచ్చు.

కాలుష్యాన్ని తగ్గించే మొక్కలు

పీస్ లిల్లీ, స్నేక్ ప్లాంట్, మనీ ప్లాంట్, అలోవెరా, స్పైడర్ ప్లాంట్, బోస్టన్ ఫెర్న్స్ మొదలైనవి గాలిలో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. అందుకే వీటిని ఇంటిలోపల అలంకరించుకోవచ్చు. ఇవి గాలిలోని కార్బన్ మోనాక్సైడ్, ట్రైక్లోరోఎథిలీన్ లాంటి కలుషితాలను తొలగిస్తాయి.

ఓటీటీ విన్నర్స్



ఖాకీతో మాఫియా పోరు

తుషార్ కాంతిరే దర్శకత్వంలో శీతల్ భాటియా నిర్మించిన క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ 'ఖాకీ: ది బెంగాల్ చాప్టర్'. గతంలో వచ్చిన 'ఖాకీ: ది బిహార్ చాప్టర్'కు ఇది సీక్వెల్. కోల్‌కతాలో మాఫియా చేతిలో ప్రభుత్వ అధికారులు హత్యకు గురవ్వడం, క్రిమినల్స్ అరాచకాలు పెరిగిపోవడం... శాంతి భద్రతలను కాపాడేందుకు ఐపీఎస్ అర్జున్ మైత్రా ఏం చేశాడనేది కథ. శక్తిమంతమైన గ్యాంగ్‌స్టర్స్, అవినీతి రాజకీయ నాయకుల బారి నుంచి సామాన్య ప్రజలను రక్షించేందుకు పోలీస్ వ్యవస్థ జరిపిన పోరును ఆసక్తికరంగా తెరకెక్కించారు. హిందీ, బెంగాలీ భాషల్లో తెరకెక్కిన ఈ సిరీస్‌లో జీత్, ప్రసేన్ జీత్ చటర్జీ, చిత్రాంగద సింగ్ ప్రధాన పాత్రలు పోషించారు.

కెనడాలో పంజాబీ డాన్

ఓ పంజాబీ యువకుడు కెనడా వెళ్లి డాన్‌గా ఎదిగిన కథతో తెరకెక్కిన సిరీస్ 'కన్నెడ'. తమ కలలను నిజం చేసుకునేందుకు విదేశాలకు వెళ్లే భారతీయులు అక్కడ పడే కష్టాలను ఈ సిరీస్ ఆవిష్కరిస్తుంది. 1990ల్లో కెనడా నేపథ్యంలో కథ సాగుతుంది. పంజాబ్‌కు చెందిన నిమ్మా తన పాటల ద్వారా జాతివివక్ష, జాత్యాహంకారంపై పోరాటం చేస్తాడు.



కొన్ని మాఫియా శక్తులు పగబట్టి అతన్ని వేటాడతాయి. తనను మట్టుపెట్టాలని చూస్తున్న గ్యాంగ్‌స్టర్స్ బారి నుంచి కాపాడుకోవడానికి అతనే ఓ ముఠాను ఏర్పాటు చేసి డాన్‌గా మారతాడు. చందన్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో పర్మీష్ వర్మ, రణ్‌వీర్ షోరే, జాస్మిన్ బజ్వా కీలకపాత్రలు పోషించారు.

ఒక్క హిట్.. ప్లీజ్!

ప్రతి శుక్రవారం టాలీవుడ్‌లో అనేక మంది రాతలు మారిపోతూ ఉంటాయి. పెద్ద పెద్ద అంచనాలతో వచ్చిన చిత్రాలు ఫట్ మంటాయి. కథబలం ఉన్న చిన్న సినిమాలు ఆడేస్తుంటాయి. ఈ క్రమంలో కొందరు స్టార్ హీరోలు కూడా హిట్‌ల కోసం పరితపిస్తూ ఉంటారు. మళ్లీ మంచి రోజులు రాకపోతాయా అని ఎదురుచూస్తూ ఉంటారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అలాంటి హీరోలెవరున్నారో చూద్దాం..



విజయం కోసం...

పెళ్లి చూపులు, అర్జున్‌రెడ్డి, గీత గోవిందం చిత్రాల హ్యాట్రిక్ హిట్‌లతో కెరీర్ ప్రారంభించిన విజయ్ దేవరకొండకు ఈ మధ్యకాలంలో విజయాలు దక్కలేదు. లైగర్ పూర్తిగా నిరాశపరిస్తే.. ఆ తర్వాత వచ్చిన ఫ్యామిలీ స్టార్ కూడా అంచనాలు అందుకోలేదు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఒక స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తున్నారు. ఇది మేలో విడుదలయ్యే అవకాశముంది. వరుస ఫ్లాప్‌ల బారిన పడిన విజయ్‌ని ఈ చిత్రమైన గట్టెక్కిస్తుందో లేదో చూడాలి.

ఆరేళ్ల నుంచి...

గత ఆరేళ్లుగా హిట్ కోసం ఎదురుచూస్తున్న నటుడు వరుణ్‌తేజ్. 2019లో వచ్చిన 'గద్దల కొండ గణేశ్' తరవాత వరుణ్‌కు చెప్పుకోదగిన విజయం లభించలేదు. ఈ మధ్యనే విడుదలైన 'మట్కా' ప్రేక్షకులను బాగా నిరాశపరిచింది. ప్రస్తుతం వరుణ్ ఒక ఇండో కొరియన్ హారర్ కామెడీ చిత్రంలో నటిస్తున్నారు.

ఇంకా దక్కని అదృష్టం...

అక్కినేని కుటుంబం నుంచి భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అఖిల్‌కు ఇప్పటి దాకా ఒక్క సూపర్ హిట్ కూడా దక్కలేదు. ఎంతో శ్రమకోర్చి తీసిన 'ఏజెంట్' తీవ్ర నిరాశనే మిగిల్చింది. అఖిల్ త్వరలోనే రెండు ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడని వార్తలు వినబడుతున్నాయి.

రాబిన్‌హుడ్ అలరిస్తాడా?

2020లో వచ్చిన 'భీష్మ' తరవాత నితిన్‌కి ఒక్క హిట్ కూడా లేదు. 'చెక్', 'రంగ్ దే', మాస్ట్రో, 'మాచర్ల నియోజకవర్గం' మొదలైనవన్నీ నిరాశే మిగిల్చాయి. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న రాబిన్‌హుడ్ ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

నిరాశలే ఎక్కువ...

గోపిచంద్‌కు 'సౌఖ్యం' తరవాత ఒక్క హిట్ కూడా పడలేదు. ఆక్సిజన్, పంతం, సీటిమార్, అరడగుల బుల్లెట్, పక్కా కమర్షియల్, రామబాణం, భీమా, విశ్వం చిత్రాలు నిరాశనే మిగిల్చాయి. తాజాగా 'ఐబీ 71', 'ఘాజీ' వంటి చిత్రాలతో గుర్తింపుతెచ్చుకున్న సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఒక చిత్రంలో నటిస్తున్నాడు. ఇది ఏ మేరకు ప్రేక్షకులకు అలరిస్తుందో చూడాలి.

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
ఇన్‌సైడ్	వెబ్‌సిరీస్	మార్చి 17
కోకోమిలన్ లేన్	వెబ్‌సిరీస్	మార్చి 17
లవ్ అండ్ హిప్‌హాప్ 3-4	వెబ్‌సిరీస్	మార్చి 18
ది అవుటరన్	హాలీవుడ్ మూవీ	మార్చి 18
ట్విస్టర్	డాక్యుసిరీస్	మార్చి 19
ఉమన్ ఆఫ్ ది డెడ్ 2	వెబ్‌సిరీస్	మార్చి 19
ది రెసిడెన్స్	వెబ్‌సిరీస్	మార్చి 20
ఖాకీ: ది బెంగాల్ ఛాప్టర్	హిందీ సిరీస్	మార్చి 20
బెట్ యువర్ లైఫ్	వెబ్‌సిరీస్	మార్చి 20
డెన్ ఆఫ్ థీవ్స్ 2: పంటేరా	హాలీవుడ్ మూవీ	మార్చి 20
వోల్ఫ్ కింగ్	యానిమేటెడ్ సిరీస్	మార్చి 20
ఆఫీసర్ ఆన్ డ్యూటీ	మలయాళ చిత్రం	మార్చి 20
గో	వెబ్‌సిరీస్	మార్చి 21



ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు



ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
లిటిల్ సైబీరియా	ఒరిజినల్ ఫిల్మ్	మార్చి 21
డ్రాగన్	తమిళ చిత్రం	మార్చి 21
సకమోటో డేస్	యానిమేషన్ సిరీస్	మార్చి 22
అమెజాన్ ప్రైమ్		
ఎ వాక్ అమాంగ్ ది టోంబ్‌స్టోన్స్	హాలీవుడ్ మూవీ	మార్చి 16
పాప్‌స్టార్	హాలీవుడ్ మూవీ	మార్చి 16
ట్విస్టర్స్	హాలీవుడ్ మూవీ	మార్చి 18
లాస్ట్ ఒన్ లాఫింగ్	వెబ్‌సిరీస్	మార్చి 20
టైలర్ పెర్రీస్ డూప్లిసిటీ	వెబ్‌సిరీస్	మార్చి 20
స్పాట్‌లైట్	హాలీవుడ్ మూవీ	మార్చి 22
జియో హాట్‌స్టార్		
అనోరా	హాలీవుడ్ మూవీ	మార్చి 17

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
శారద	కన్నడ చిత్రం	మార్చి 17
గుడ్ అమెరికన్ ఫ్యామిలీ	వెబ్‌సిరీస్	మార్చి 19
కన్నెడా	హిందీ సిరీస్	మార్చి 21
టాటా ఐపీఎల్	క్రికెట్ సిరీస్	మార్చి 22
వికెడ్	హాలీవుడ్ మూవీ (హిందీలో)	మార్చి 22
ఈటీవీ విన్		
జితేందర్‌రెడ్డి	తెలుగు చిత్రం	మార్చి 20
హెచ్‌బీవో మ్యాక్స్		
ఎ బాడీ ఇన్ ది స్నో1	వెబ్‌సిరీస్	మార్చి 17
ఎ క్లీన్ షీట్	వెబ్‌సిరీస్	మార్చి 17
సింగ్ సింగ్	హాలీవుడ్ మూవీ	మార్చి 21
ఎ డీసెంట్ మాన్	వెబ్‌సిరీస్	మార్చి 22

పశువుల మేతగా పంటలు!

- వేసవి ప్రారంభంలోనే అన్నదాతలకు ఎండదెబ్బ
- బోరు పంపుల్లో సన్నబడిన నీటి ధార
- చేతికొచ్చిన పంటలు ఎండుతున్న వైనం
- సాగుకు పెట్టిన పెట్టుబడి హుష్ కాకి
- ఆదుకోవాలంటూ ప్రభుత్వానికి రైతుల వేడుకోలు


మద్దూరు: సలాఖ్‌పూర్‌లో బోరు నుంచి సన్నటి ధార


తొగుట: పెద్దమాసాన్‌పల్లిలో ఎండిపోయిన వరి చేను, పంటకు నీరందక మేకలకు మేతగా వదిలేసిన రైతు

మద్దూరు/తొగుట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): భానుడి భగభగలతో రైతన్నలు అతలాకుతలమవుతున్నారు. కోటి ఆశలతో వరిసాగు చేపట్టిన అన్నదాతలకు భూగర్భజలాలు దినదిన గండంగా మారాయి. బోరుబావుల్లోంచి నీటి ధారలు సన్నబడి ఒక్కో మడి ఎండిపోతుండటంతో దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో చెరువులు, కుంటలు ఎండిపోతుండటంతో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. దీంతో బోరు, బావుల్లో నీటి మట్టం పడిపోయి పంటలు ఎండిపోతుండటంతో సాగు చేసిన వరి పొలాలు పశువులకు మేతగా మారుతున్నాయి.

మద్దూరు మండలంలో ఇలా..

మండలంలో ప్రస్తుత రబీ సీజన్‌లో 9,560 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. మండలంలోని లద్నూరు రిజర్వాయర్‌కు దేవాదుల ప్రాజెక్ట్ కింద 22,341 ఎకరాలకు, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 6 వేల ఎకరాలకు సాగునీళ్లు అందుతాయని ఆశపడ్డ రైతులకు ఎదురుచూపులే మిగిలాయి. రిజర్వాయర్ కింద ఏర్పాటు చేసిన ప్రధాన కాలువలతో పాటు పిల్ల కాలువలు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. కొద్దిపాటి నీటిని అందిస్తున్న బోర్లు చివరిదాక పంటను ఆదుకుంటాయో లేదోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రిజర్వాయర్‌లోకి నీటిని వదిలి చెరువులు, కుంటలు నింపితే తప్ప పంటలు చేతికందే పరిస్థితులు లేదని కంటతడి పెడుతున్నారు.

తొగుటలో 300 ఎకరాల పంట నష్టం

తొగుట మండలంలో 11,200 ఎకరాల్లో వరి, 1950 ఎకరాల్లో మొక్కజొన్న, 2350 ఎకరాల్లో పొద్దుతిరుగుడు, 350 ఎకరాల్లో కూరగాయల పంటలను రైతులు సాగుచేసినట్లు సమాచారం. పంట చేతికందే దశలో నీరు లేక గుడికందుల, పెద్దమాసాన్‌పల్లి, ఎల్లారెడ్డిపేట, బండారుపల్లి, తొగుట, ఘనపూర్, లింగాపూర్, వెంకట్రావ్‌పేట గ్రామాల్లో సుమారు 300 ఎకరాల్లో రైతులు సాగు చేసిన వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోయి పశువుల మేతగా మారాయి. ఆరుగాలం కష్టంచేసి సాగుచేసిన పంట కళ్లముందే ఎండిపోతుండటంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారు. మండలంలోనే 50 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మించినప్పటికి బోరు, బావుల్లోకి ఊట రాకపోవడంతో ఈ ప్రాంత రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

మూడెకరాల్లో సాగు చేశా..



సలాఖ్‌పూర్ గ్రామంలోని స్కూల్‌కు ఎదురుగా ఉన్న భూమిలో 3 ఎకరాల్లో వరి సాగు చేశా. కొత్తగా వేసిన బోరులో నీటిధార బాగానే ఉండగా, పాత బోరు ఒకటి ఉండటంతో నీళ్లకు ఇబ్బంది లేదనుకున్నా. పొట్టకు వచ్చే దశలో కొత్తగా వేసిన బోరు ఒక్కసారిగా ఎండిపోయింది. దీంతో నీళ్లందని పరిస్థితుల్లో ఒక్కో మడి ఎండిపోతూ వచ్చింది. పాత బోరు నుంచి అంతంత మాత్రంగానే నీరు వస్తున్నది. ప్రస్తుతం ఎకరం పంట దక్కించుకునేందుకు పక్కభూమి రైతును బతిమిలాడి నీళ్ల అడుక్కుంటున్నా. పంట మీద పెట్టుబడి పోయినట్టే.

- అల్లాబ్, సలాఖ్‌పూర్ రైతు, మద్దూరు మండలం

నష్టపరిహారం చెల్లించాలి



నాలుగెకరాలు కౌలుకు తీసుకుని మొక్కజొన్న పంటసాగు చేశాను. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో పంట ఎండిపోయింది. పంటపెట్టుబడికోసం అప్పులు చేసినం. ఇపుడు పంట ఎండిపాయే పెట్టుబడికి చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదు. ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

- మల్లుగారి శ్రీకాంత్‌రెడ్డి, గుడికందుల రైతు, తొగుట మండలం

ఏఐ ఆధారిత బోధనతో విద్యార్థులకు మేలు

- పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌తో బోధన షురూ


జగదేవ్‌పూర్: వట్టిపల్లి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి


కుకునూరుపల్లి: ఏఐ బోధనను ప్రారంభిస్తున్న ఎంఈవో బచ్చలి సత్తయ్య

జగదేవ్‌పూర్/కుకునూరుపల్లి/చిన్నకోడూరు/రాయపోల్/దుబ్బాక, మార్చి 15(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా ఆయా మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత బోధనను సంబంధిత అధికారులు ప్రారంభించారు. ఇందులో భాగంగా జగదేవ్‌పూర్ మండలంలోని వట్టిపల్లిలో సిద్దిపేట డీఈవో ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ఏఐ ఆధారిత బోధనను ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఈవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువు గురించి ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో బాధ్యత వహించి బోధన చేస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తే మంచి పౌరులుగా తయారవుతారని సూచించారు. భవిష్యత్తు అంతా ఏఐదే అని చిన్నతనం నుంచి విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని నేర్చుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మాధవ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం కనకయ్య, పాఠశాల హెచ్ఎం సరోజ తదితరులు ఉన్నారు. కుకునూరుపల్లి మండలంలో రెండు పాఠశాలలు ఏఐ ఆధారిత బోధనకు ఎంపికయ్యాయని ఎంఈవో బచ్చలి సత్తయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మండలంలోని తిప్పారం, మంగోల్ ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ బోధనను ప్రారంభించారు. చిన్నకోడూరు మండలంలోని రామంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను మండల విద్యాధికారి యాదవరెడ్డి ప్రారంభించారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైస్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థుల తల్లులకు క్రీడలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల తల్లులను, అంగన్‌వాడీ టీచర్‌లను, స్కావెంజర్‌లను, వంట కార్మికులను మొత్తం 68 మంది మహిళలను శాలువాలతో సన్మానించారు. రాయపోల్ మండలం వడ్డేపల్లి, రాంసాగర్, అనాజీపూర్, కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ ఆధారిత విద్యాబోధనను ఎంఈవో సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు కంప్యూటర్ ఆధారిత బోధనతో మేలు కలుగుతుందని ఆయన వివరించారు. దుబ్బాక మున్సిపాలిటీలోని దుంపపల్లి జడ్పీ హైస్కూల్‌లో ఏఐ ఆధారిత బోధనను ఎంపీడీవో భాస్కరశర్మ, ఎంఈవో ప్రభుదాస్ శనివారం ప్రారంభించారు.

ఘనంగా ముగిసిన వసంతోత్సవం


వేణుగోపాలస్వామి ఆలయ వసంతోత్సవంలో భక్తులు

చేర్యాల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): చేర్యాల పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో రెండురోజులుగా చేపట్టిన వసంతోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా వేణుగోపాలస్వామికి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం ఉంజల్ సేవ చేపట్టారు. భక్తులు రంగులు చల్లుకున్నారు.

వైభవంగా మహంకాళీ కల్యాణం

మిరుదొడ్డి,మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారం గ్రామంలో మంగళవారం మహంకాళీదేవత కల్యాణమహోత్సవాన్ని ఆ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పురోహితుడు జయరామశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలను నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

పాఠశాలకు పోడియం బహూకరణ

మర్కుక్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మర్కుక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంటలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వై. చిన్నబ్రహ్మయ్య తన మాతృమూర్తి మహాలక్ష్మి జ్ఞాపకార్థం రూ. 12,550 విలువ చేసే పోడియంను శనివారం పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో వెంకటరాములు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు మృతి

వర్గల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): వర్గల్ మండల కేంద్రానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కటికే కిషన్(45) గుండెపోటుతో శనివారం కన్నుమూశారు. గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి కిషన్ మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబసభ్యులకు ఆర్థిక సాయమందించారు. మృతి చెందిన కటికే కిషన్ గతంలో తెలుగుదేశం పార్టీ కోసం గ్రామ అధ్యక్షుడిగా పని చేశారని, పార్టీతో పాటు దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును అభిమానించే వ్యక్తిగా పార్టీలో ఎంతో గుర్తింపు పొందారని ప్రతాప్‌రెడ్డి కొనియాడారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దేవగణిక నాగరాజు, టీడీపీ అభిమానులు ప్రవీణ్‌గౌడ్, నవీన్ గుప్త, రవీందర్ రెడ్డి, కనకయ్యతో పాటు టీడీపీ అభిమానులు, తదితరులు ఉన్నారు. కాగా కటికే కిషన్ అకాల మరణం బాధాకరమని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కిషన్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

రేపు హుస్నాబాద్ అంగడి వేలం

హుస్నాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతీ శుక్రవారం జరిగే అంగడికి వేలంపాటను సోమవారం నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనడానికి రూ. 10 లక్షలు ధరావత్తు చెల్లించాల్సి ఉండగా చివరి రోజైన శనివారం సాయంత్రం వరకు 11 మంది చెల్లించారు. గత ఏడాది ఈ అంగడికి రూ. 1. 6 కోట్లు ఆదాయం వచ్చింది. వేలం దక్కించుకున్నవారు ఏప్రిల్ 1నుంచి ఏడాదిపాటు ఫీజు వసూలు చేసుకుంటారు.

విజయ డైరీ పాల సేకరణకు అద్దె ఆటోలు

ములుగు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ములుగు మండల మహిళా సమాఖ్య ద్వారా నడుపుతున్న విజయ డైరీలో పాల సేకరణకు గూడ్స్ ఆటోలు అవసరం ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఒక కిలోమీటరుకు రూ. 8 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. నాలుగు రూట్లలో పాల సేకరణ కోసం నాలుగు ఆటోలు అవసరం ఉన్నాయని, ఆసక్తి గలవారు ములుగు ఏపీఎంను సంప్రదించాలని పేర్కొన్నారు.

పద్యకవి వెంకట్‌కు అవార్డు

చేర్యాల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన పద్యకవి వెంకట్ డాక్టర్ ఆఫ్ తెలుగు లిటరేచర్ అవార్డును అందుకున్నారు. శనివారం హైదరాబాద్‌లో ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ సంస్థ, ఇందిర ఆర్ట్ ఫౌండేషన్‌సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళన అవార్డుల ప్రధానోత్స కార్యక్రమంలో ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ చైర్మన్ ఆటూరి విల్సన్, సినీనటుడు పసునూరి శ్రీనివాస్ తదితరులు వెంకట్‌కు అవార్డును అందజేశారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

రాయపోల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కర్ణాల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యం బారినపడి హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.

కాన్షీరాం జయంతి

కోహెడ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలం చెంచల్ చెరువుపల్లిలో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో శనివారం కాన్షీరామ్ 91 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధర తీసుకుంటే చర్యలు



నారాయణరావుపేటలో సమావేశంలో మాట్లాడుతున్న లీగల్ సెల్ సర్వీసెస్ జిల్లా అథారిటీ సెక్రెటరి స్వాతిరెడ్డి

సిద్దిపేట రూరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఏదైనా దుకాణదారుడు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధర తీసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చునని లీగల్ సెల్ జిల్లా సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నారాయణరావుపేట మండలకేంద్రంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినియోగదారులు ఏ వస్తువు కొన్నా తప్పకుండా బిల్లు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే కన్స్యూమర్ కోర్టులో ఉచితంగా కేసు వేయవచ్చని లేదా హెల్ప్‌లైన్ సెంటర్ 1800-11-4000 లేదా 1915కి ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు. న్యాయపరమైన సలహాలు సూచనల కోసం 15100టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి, సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, బుగ్గరాజేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి

గజ్వేల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): వినియోగదారుల హక్కుల పరిరక్షణకు మనమందరం కృషి చేద్దామని గజ్వేల్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ బి. ప్రియాంక పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గజ్వేల్ సీఐ సైదా, మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరేష్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, ఇన్‌స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ పి. గోపాల్, వైస్ ప్రెసిడెంట్ కె. వినోద్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సుధాకర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి

హుస్నాబాద్ టౌన్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పొద్దు తిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి కోరారు. శనివారం ఆయన హుస్నాబాద్ మార్కెట్ యార్డులో సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. రైతులు పొద్దుతిరుగుడు గింజల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర రూ. 7280 పొందాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ చందు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి అయిలయ్య, సీఈవో తిరుమల తదితరులున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

గజ్వేల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని శాసనమండలి సభ్యుడు డాక్టర్ వంటేరి యాదవరెడ్డి కోరారు. గజ్వేల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందులు, సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జేజాల వెంకటేశ్‌గౌడ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ఉత్పత్తులను విక్రయించాలని సూచించారు. వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, ఏడీఏ బాబునాయక్, మార్కెట్ సిబ్బంది తదితరులున్నారు.

తలాపునే మల్లన్నసాగర్.. తడి ఎరుగని నేల

(5వ పేజీ తరువాయి)

40 శాతం పనులను చేయాల్సి ఉంది. ఇక పంటలకు నీరందించే మైనర్, సబ్‌మైనర్ కాలువలకు ఎప్పుడు శ్రీకారం చుడుతారో వేచిచూడాలి.

కాలువకు గండికొట్టి.. చెరువులకు మళ్లించి

మైనర్, సబ్‌మైనర్ కాలువలు పూర్తికాకపోవడంతో చెరువులను నింపడం కష్టంగా మారింది. నియోజకవర్గంలో ఇప్పటి వరకు పూర్తయిన 4ఎల్, 6ఆర్ కాలువల ద్వారా చెరువులకు నీళ్లు మళ్లించేందుకు తాత్కాలికంగా గండికొట్టక తప్పలేదు. ప్యాకేజీ-12లోని 6-ఆర్, 4-ఎల్ కాలువల కింద సుమారు 265 కిలోమీటర్ల మైనర్, సబ్‌మైనర్ కాలువలను నిర్మించాల్సి ఉంది. దీని ద్వారా తొగుట 8, దుబ్బాక 22 చెరువులకు నీరందిస్తారు. మైనర్, సబ్‌మైనర్ కాలువలు ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రధాన కాలువలకు గండికొట్టి ఈ చెరువులను నింపారు. దుబ్బాక మండలం కమ్మర్‌పల్లిలోని చెరువులను కూడా కాలువలకు గండికొట్టి నింపారు.

నిధులు లేక ఆగిన పనులు

నాలుగు ప్రధాన కాలువలతోపాటు డిస్ట్రిబ్యూటరీ, మైనర్, సబ్‌మైనర్ కాలువల నిర్మాణానికి ప్రభుత్వం సుమారు రూ.250 కోట్ల వరకు వెచ్చించాల్సి ఉంది. దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట మండలంతోపాటు, దౌల్తాబాద్, రాయపోల్‌లోని కొన్ని గ్రామాలు 12 ప్యాకేజీలో ఉండగా, చేగుంట, దౌల్తాబాద్, నార్సింగ్, రాయపోల్‌లోని కొన్ని గ్రామాలు 13 ప్యాకేజీ కిందా వర్తిస్తుంది. ఆయా కాలువల ఏర్పాటుకు భూసేకరణతో పాటు నిర్మాణం పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది. అంతేగాక గత ప్రభుత్వం కంటే ఎక్కువ పరిహారం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ప్రస్తావించడంతో మార్కెట్ ధరకు అనుగూనంగా ప్రభుత్వం తమకు పరిహారం ఇవ్వాల్సిందేననీ రైతులు పట్టుబడుతున్నారు. దీంతో ఎల్-1, ఎల్-2 పనులకు విఘాతం కలుగుతుంది.

చిన్నబోతున్న 'పెద్దచెరువులు'

పోతరెడ్డిపేట, దుబ్బాక పెద్దచెరువు సమస్య ఏళ్ల నుంచి కలగానే మిగిలింది. పోతరెడ్డిపేట పెద్దచెరువుకు నీళ్లందించేందుకు ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు ప్రయత్నించినా నీళ్లురాలేవు. మల్లన్నసాగర్ నిర్మాణం తరువాత ప్యాకేజీ-13 ద్వారా పోతరెడ్డిపేట పెద్దచెరువు, చేగుంట, దౌల్తాబాద్ మండలాలకు కాలువ తవ్వేందుకు ప్రతిపాదనలు చేశారు. ఇందులోనూ నిధుల సమస్య, భూసేకరణ సమస్య తలెత్తింది. నాలుగు దశాబ్దాలుగా కలగానే ఉన్న పోతరెడ్డిపేట పెద్దచెరువు నీటి కాలువలకు మోక్షం లేకుండా పోయింది. దుబ్బాక పెద్దచెరువు పరిస్థితి ఇంతే. ప్రస్తుతం తన ఉనికిని కోల్పోతుంది. 189 ఎకరాల విస్తీర్ణంతో ఉన్న పెద్దచెరువు కబ్జాకు గురైంది. అయితే ఇక్కడి నుంచే మల్లన్నసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఎల్-4ను ఏర్పాటు చేశారు. తలాపునే కాలువ పారుతున్నప్పటికీ, దుబ్బాక పెద్దచెరువుకు మాత్రం మళ్లించడంలేదనే విమర్శలున్నాయి.

నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి: విద్యుత్‌శాఖ డీఈ


సబ్‌స్టేషన్‌లో ఫైర్‌సేఫ్టీని పరిశీలిస్తున్న డీఈ

చిన్నకోడూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని విద్యుత్‌శాఖ డీఈ రామచంద్రయ్య సూచించారు. చిన్నకోడూరు మండలం పెద్దకోడూరులోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంఆర్‌టీ ఏఈ రమేష్ రాజ్యన్, సబ్ ఇంజనీర్ సాయి, ఆపరేటర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ జరిపించాలి


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్ మార్కెట్ సీసీఐ పత్తి కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకోకుండా అసలు సూత్రధారులపై చర్యలు చేపట్టాలన్నారు. శనివారం హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్ తదితరులు విలేకరులతో మాట్లాడారు. హుస్నాబాద్ ప్రాంత రైతులకు ప్రయోజనం లేకుండా ఇతర జిల్లాల నుంచి బినామీ రైతుల పేరిట వ్యాపారులతో కుమ్మక్కై పత్తిని కొనుగోలు చేశారని ఆరోపించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల పాత్ర ఉందన్నారు. మార్కెట్ కార్యాలయంలో పని చేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఒకేరోజు అక్రమంగా 670 టోకెన్లు కొట్టారని ఇది ఎవరి అండతో చేశారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. మంత్రికి చిత్తశుద్ధి ఉంటే వారం రోజుల్లో ఈ అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని లేదా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్రాంరెడ్డి, ఇంద్రాల సారయ్య, కన్నోజు రామకృష్ణ తదితరులున్నారు.

జగదీశ్‌రెడ్డి శాసనసభ్యత్వం రద్దు చేయాలి

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి

గజ్వేల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి శాసనసభ్యత్వం రద్దు చేయాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కోరారు. గజ్వేల్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోని పక్షంలో నిరాహారదీక్ష చేస్తామంటున్న కేటీఆర్ మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, నల్గొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల సభ్యత్వాలను రద్దు చేసిన విషయాన్ని అప్పుడే మరిచిపోయారా అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌ను అగౌరవ పరచడం సిగ్గుచేటని, ఆయనకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ఆందోళన పేరిట రోడ్డున పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఉద్యమ కాలం నుంచి ఆ పార్టీలో దళితులకు అన్యాయమే జరుగుతుందని, దళితుల పట్ల ప్రేమ ఉన్నట్లు నటిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాటకాలను దళిత సమాజం గమనించాలని కోరారు.

సస్పెన్షన్‌కు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దహనం


సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్ టౌన్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ సమావేశాల్లో జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హుస్నాబాద్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే నాయకుల గొంతులను కాంగ్రెస్ ప్రభుత్వం నొక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, నియోజకవర్గ అధికార ప్రతినిధులు అయిలేని మల్లిఖార్జున్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, మాజీ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, నాయకులు తదితరులున్నారు.

కళాశాల విద్యార్థులకు హాస్టళ్లను ఏర్పాటు చేయాలి



కొమురవెల్లిలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

చేర్యాల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కొమురవెల్లి మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ఎస్సీ, బీసీ ప్రభుత్వ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఎమ్మార్వో, తహసీల్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్‌కుమార్ మాట్లాడుతూ కొమురవెల్లి మండలం ఏర్పడి ఎనిమిదేళ్లు గడిచినా జూనియర్ కళాశాలతో పాటు విద్యాసంస్థలలో మౌలికవసతుల కల్పనకు చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమురవెల్లిలో కళాశాలతో పాటు హాస్టళ్లను ఏర్పాటుచేయాలని, లేదా ఆందోళనలు చేస్తామన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్ కార్యాలయ అధికారులకు అందజేశారు. అంతకుముందు విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నంగునూరు, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. మండలంలోని గట్ల మల్యాల గ్రామంలో శనివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామానికి జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.35లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు తిప్పని రమేశ్, కర్ణకంటి రవీంద్ర చారి, పార్టీ నాయకులు గాండ్ల రమేశ్, భాగు శ్రీకాంత్ యాదవ్, రాజేశం, మల్లేశం, ఎర్ర రమేశ్, వెంకటేష్, బత్తుల వెంకటయ్య, ఆవుల సాగర్, బత్తుల లక్ష్మణ్, చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చాట్లపల్లిలో చలివేంద్రం ప్రారంభం

జగదేవ్‌పూర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చాట్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు బరిగె భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొండపోచమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కావ్యదుర్గయ్యల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దప్పిక తీర్చేందుకు గ్రామానికి చెందిన భాస్కర్ వారి నానమ్మ తాతయ్యలైన మల్లమ్మ, యాదయ్యల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు యాదయ్య, కిష్టయ్య, ప్రభాకర్, శ్రీను, పోసే రాజు, గోక నర్సింలు, కనకయ్య తదితరులు ఉన్నారు.

566	74	పట్టా	మెట్టు/ మాగాణి	4.02 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 75	చింత పట్ల గ్రామం				
567	75/అ	పట్టా	మెట్టు/ మాగాణి	2.39 00	వల్లంల కిష్టా రెడ్డి (రాంరెడ్డి)	సర్వే నం. 68	సర్వే నం. 74	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
568	75/ఆ3	పట్టా	మెట్టు/ మాగాణి	0.29 00	సత్యనారాయణ రెడ్డి వల్లముల (రాంరెడ్డి)	సర్వే నం. 68	సర్వే నం. 74	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
569	75/ఇ1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.17 00	మల్లెపల్లి అంజయ్య యాదవ్ (నరసింహా)	సర్వే నం. 68	సర్వే నం. 74	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
570	75/ఇ1/1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.02 00	గుర్క వెంకటయ్య (నర్సింహా)	సర్వే నం. 68	సర్వే నం. 74	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
571	75/ఆ4/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.38 00	గుర్క వెంకటయ్య (నర్సింహా)	సర్వే నం. 68	సర్వే నం. 74	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
572	75/ఆ4/1	పట్టా	మెట్టు/ మాగాణి	2.00 00	జల్లెబోయిన సరిత (జల్లెబోయిన యెల్లేష్ యాదవ్)	సర్వే నం. 68	సర్వే నం. 74	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
573	75/ఇ1/1/1	పట్టా	మెట్టు/ మాగాణి	1.00 00	దొడ్డి పర్వ (యాదయ్య)	సర్వే నం. 68	సర్వే నం. 74	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
		మొత్తం		8.05									
574	76/అ	పట్టా	మెట్టు/ మాగాణి	0.14 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
575	76/ఆ	పట్టా	మెట్టు/ మాగాణి	0.34 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
576	76/ఇ	పట్టా	మెట్టు/ మాగాణి	0.34 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
577	76/ఈ	పట్టా	మెట్టు/ మాగాణి	0.14 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
578	76/ఉ	పట్టా	మెట్టు/ మాగాణి	0.14 00	బొమ్మరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
579	76/ఊ/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.11 50	బొమ్మరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
580	76/ఋ/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.11 50	బొమ్మరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
581	76/ఎ/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.07 00	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
582	76/ఎ/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.07 00	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
583	76/ఏ/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.06 50	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
584	76/ఏ/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.06 50	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
585	76/ఐ/1/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.11 50	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
586	76/ఒ/1/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.11 50	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
587	76/ఐ/1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.11 50	కూరెల్ల వేములయ్య (కూరెల్ల నర్సింహా)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
588	76/ఒ/1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.11 50	కూరెల్ల వేములయ్య (కూరెల్ల నర్సింహా)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 68	చింత పట్ల గ్రామం				
		మొత్తం		5.06									
589	77/1	పట్టా	మెట్టు/ మాగాణి	17.22 00	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68	సర్వే నం. 68	సర్వే నం. 78	సర్వే నం. 68				
590	78/ఈ	పట్టా	మెట్టు/ మాగాణి	0.21 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
591	78/ఉ	పట్టా	మెట్టు/ మాగాణి	1.12 50	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
592	78/అ	పట్టా	మెట్టు/ మాగాణి	0.20 00	బొమ్మరెడ్డి గుర్రం (నారాయణరెడ్డి)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
593	78/ఊ/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.17 00	బొమ్మరెడ్డి గుర్రం (నారాయణరెడ్డి)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
594	78/ఋ/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.17 50	బొమ్మరెడ్డి గుర్రం (నారాయణరెడ్డి)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
595	78/ఆ/1/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.04 00	మండల లక్ష్మయ్య (లక్ష్మయ్య)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
596	78/ఏ	పట్టా	మెట్టు/ మాగాణి	0.21 00	మండల సాయిలు (జంగయ్య)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
597	78/ఐ/1/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.00 50	మండల అంజయ్య (రామయ్య)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
598	78/ఆ/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.24 25	మండల భాస్కర్ (మండల లక్ష్మయ్య)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
599	78/ఆ/1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.24 25	మండల కృష్ణకాంత్ (లక్ష్మయ్య)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
600	78/ఎ/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.10 50	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68 & 79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76 & 68				
601	78/ఎ/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.10 50	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68 & 79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76 & 68				
602	78/ఏ/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.10 50	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68 & 79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76 & 68				
603	78/ఏ/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.10 50	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68 & 79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76 & 68				
604	78/ఐ/1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.17 00	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68 & 79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76 & 68				
605	78/ఒ/1/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.00 50	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68 & 79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76 & 68				
606	78/ఒ/1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.17 00	సిరి లక్ష్మిసాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (సిరి లక్ష్మి సాయి కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్)	సర్వే నం. 68 & 79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76 & 68				
607	78/ఐ/1/3	పట్టా	మెట్టు/ మాగాణి	0.17 50	కూరెల్ల వేములయ్య (కూరెల్ల నర్సింహా)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
608	78/ఒ/1/3	పట్టా	మెట్టు/ మాగాణి	0.17 00	కూరెల్ల వేములయ్య (కూరెల్ల నర్సింహా)	సర్వే నం. 68&79	సర్వే నం. 77	సర్వే నం. 19	సర్వే నం. 76&68				
		మొత్తం		7.33									
609	79/ఇ1/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.09 00	మల్లారెడ్డి కొలను (వెంకట్రామ్ రెడ్డి)	సర్వే నం. 19	సర్వే నం. 78	సర్వే నం. 19	సర్వే నం. 19				
610	79/ఆ2/2/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.06 00	మండల సాయమ్మ (నర్సింహా)	సర్వే నం. 19	సర్వే నం. 78	సర్వే నం. 19	సర్వే నం. 19				
611	79/అ	పట్టా	మెట్టు/ మాగాణి	0.26 00	టీ విద్యా సాగర్ (టీ ప్రభాకర్)	సర్వే నం. 19	సర్వే నం. 78	సర్వే నం. 19	సర్వే నం. 19				
612	79/ఆ2/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.13 00	టీ సందీప్ సాగర్ (టీ ప్రభాకర్)	సర్వే నం. 19	సర్వే నం. 78	సర్వే నం. 19	సర్వే నం. 19				
613	79/ఆ2/2/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.07 00	టీ సందీప్ సాగర్ (టీ ప్రభాకర్)	సర్వే నం. 19	సర్వే నం. 78	సర్వే నం. 19	సర్వే నం. 19				
614	79/ఇ1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.17 00	దుద్దుకూరు రాజశేఖర్ (శ్రీనివాసులు)	సర్వే నం. 19	సర్వే నం. 78	సర్వే నం. 19	సర్వే నం. 19				
		మొత్తం		1.38									
615	80/ఆ4	పట్టా	మెట్టు/ మాగాణి	0.34 00	శ్రీ అహోబిల స్వామి (శ్రీ అహోబిల స్వామి)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
616	80/ఆ3/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.21 00	బొమ్మరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
617	80/ఆ5/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.26 00	బొమ్మరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
618	80/ఆ6/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.26 00	బొమ్మరెడ్డి గుర్రం (నారాయణ రెడ్డి)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
619	80/ఇ1/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.15 50	మేఘనాథరెడ్డి కొలను (వెంకట్రామిరెడ్డి)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
620	80/ఇ2/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.15 50	మేఘనాథరెడ్డి కొలను (వెంకట్రామిరెడ్డి)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
621	80/ఆ5/1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.26 00	రాంరెడ్డి కె (వెంకట్ రెడ్డి)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
622	80/ఆ6/1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.25 50	రాంరెడ్డి కె (వెంకట్ రెడ్డి)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
623	80/ఆ7	పట్టా	మెట్టు/ మాగాణి	0.31 00	మండల సాయిలు (జంగయ్య)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
624	80/ఆ/1	పట్టా	మెట్టు/ మాగాణి	1.00 00	కుంటి బాలరాజు (కుంటి లక్ష్మమ్మ)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
625	80/ఆ/2	పట్టా	మెట్టు/ మాగాణి	1.00 00	కుంటి రాములు (కుంటి లక్ష్మమ్మ)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
626	80/ఆ/3	పట్టా	మెట్టు/ మాగాణి	1.00 00	కుంటి యాదయ్య (కుంటి లక్ష్మమ్మ)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
627	80/ఆ/4	పట్టా	మెట్టు/ మాగాణి	1.00 00	కుంటి పర్వతాలు (కుంటి లక్ష్మమ్మ)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
628	80/ఇ1/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.15 50	మొహమ్మద్ జావీద్ (మహమ్మద్ జాఫర్)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
629	80/ఇ2/2	పట్టా	మెట్టు/ మాగాణి	0.15 50	మొహమ్మద్ జావీద్ (మహమ్మద్ జాఫర్)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
630	80/ఆ3/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.11 00	విస్లావత్ బాలు (బిల్యా)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
631	80/ఆ5/1/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.25 50	విస్లావత్ బాలు (బిల్యా)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
632	80/ఆ6/1/1	పట్టా	మెట్టు/ మాగాణి	0.26 00	విస్లావత్ బాలు (బిల్యా)	సర్వే నం. 19	సర్వే నం. 68	సర్వే నం. 19	సర్వే నం. 19				
		మొత్తం		11.34									
633	81/ఇ1	పట్టా	మెట్టు/ మాగాణి	6.01 00	మల్లెపల్లి అంజయ్య (నర్సింహా)	సర్వే నం. 19	చింత పట్ల గ్రామం	సర్వే నం. 19	సర్వే నం. 82				
634	81/ఇ1/1/1	పట్టా	మెట్టు/ మాగాణి	1.00 00	మల్లెపల్లి అంజయ్య (నర్సింహా)	సర్వే నం. 19	చింత పట్ల గ్రామం	సర్వే నం. 19	సర్వే నం. 82				
635	81/ఆ2	పట్టా	మెట్టు/ మాగాణి	4.00 00	వస్పరి జంగయ్య (జంగయ్య)	సర్వే నం. 19	చింత పట్ల గ్రామం	సర్వే నం. 19	సర్వే నం. 82				
636	81/ఆ2	పట్టా	మెట్టు/ మాగాణి	1.00 00	వస్పరి జంగయ్య (జంగయ్య)	సర్వే నం. 19	చింత పట్ల గ్రామం	సర్వే నం. 19	సర్వే నం. 82				
637	81/ఇ1/1/2	పట్టా	మెట్టు/ మాగాణి	2.00 00	ఉమేష్ కేడియా (లేట్ గుజ్జరిలాల్ కేడియా)	సర్వే నం. 19	చింత పట్ల గ్రామం	సర్వే నం. 19	సర్వే నం. 82				
		మొత్తం		14.01									
638	82	పట్టా	మెట్టు/ మాగాణి	7.07 00	దాసరి పుల్లయ్య (దాసరి) పుల్లమ్మ (దాసరి) [illegible](గాడ్)	సర్వే నం. 19 & 81	చింత పట్ల గ్రామం	సర్వే నం. 87	సర్వే నం. 83 & 84				
	పూర్తి మొత్తం			821.11									

ఈ ప్రకటన సెక్షన్-11(1) యొక్క హేతుబద్ధమైన నష్టపరిహారం హక్కు మరియు భూసేకరణ, పునరావాస మరియు పునరావాసం చట్టం 2013 (చట్టం నం.30/2013) హేతుబద్ధమైన నష్టపరిహారం మరియు భూసేకరణ, పునరావాస మరియు పునరావాసంలో పారదర్శకత (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం నం.21 యొక్క 2017) చే సవరించబడిన విధంగా దాని క్రింద సంబంధించిన అందరి కొరకు పై చట్టం ఏర్పాటు క్రింద ప్రకటించబడింది.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్, రెవిన్యూ డివిజనల్ అధికారి/భూమి సేకరణ అధికారి యొక్క కార్యాలయంలో పని వేళలలో ఏ పని రోజు అయినా భూమి యొక్క ప్లాన్ తనిఖీ చేసుకొనవచ్చును. సదరు చట్టం యొక్క సెక్షన్-12లో నిర్దేశించబడిన విధంగా మరియు ఏర్పాటు ప్రకారం జిల్లా కలెక్టర్-కం-ఎక్స్‌ప్రొప్రియేట్ గవర్నమెంట్ వారు, రెవిన్యూ డివిజనల్ అధికారి/భూసేకరణ అధికారి, ఇబ్రహీంపట్నం డివిజన్ మరియు వారి సిబ్బందిని భూమిలోకి ప్రవేశం, మరియు భూమి సర్వే, ఏ భూమికైనా లెవెల్స్ తీసుకోవడం, త్రవ్వకం, లేదా సబ్-సోయిల్‌లోనికి బోర్, మరియు అవసరమైన ఇతర అన్ని పనులు సరియైన వారి పని యొక్క అధీకృతంగా అమలు చేసుకోవడానికి హర్షామోదం వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ వారి ముందస్తు అనుమతి లేకుండా అటువంటి ప్రకటన యొక్క ప్రచురణ తేదీ నుండి ఆ భూమిపై చట్టం యొక్క 11(4) సెక్షన్ క్రింద ఏ వ్యక్తీ, ఎటువంటి వ్యవహారాలు లేదా భూమి యొక్క వ్యవహారాలకు కారణమయ్యేవి ఏది అనగా అమ్మకం/కొనుగోలు వగైరా, లేదా ఆ భూమిపై చిక్కులు సృష్టించడం చేయకూడదు.

సేకరణకు అభ్యంతరాలు, ఏవైనా వుంటే మరియు ఆసక్తి గల/నష్టపరిహారం యొక్క సంప్రదింపుల సెటిల్‌మెంట్ ప్రభావితాలు గల వ్యక్తులందరూ వారి క్లెయిములు భూమి పట్ల ఆసక్తి గల వ్యక్తి చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు ప్రకారం ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి (60) రోజులలోపుగా వారి అభ్యంతరాలు, క్లైములు జిల్లా కలెక్టర్/అధీకృత అధికారి ఎదుట దాఖలు చేసుకొనవచ్చును.

సం/-. తహసీల్దార్ యాచారం మండలం | సం/-. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ఇబ్రహీంపట్నం డివిజన్ | సం/-. అదనపు కలెక్టర్(R) రంగారెడ్డి జిల్లా | సం/-. జిల్లా కలెక్టర్ రంగారెడ్డి జిల్లా

DIPR RO.NO: 799/LA/PP/Advt/Agency/2024-25

పొదరిల్లు

- ఇళ్ల ఆవరణలోనే తోట
- సోదరుల ప్రకృతి వ్యవసాయం
- పూలు, పండ్లు, కూరగాయల పెంపకం
- ఆహ్లాదంతో పాటు ఆదాయం





కమలాకర్‌రావు ఇంటి ఆవరణంలోని అల్లం తోట, పూల చెట్టు

హుస్నాబాద్ రూరల్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ప్రకృతిపై వారికున్న అమితమైన ప్రేమ వారి ఇళ్లను ఓ పొదరిల్లుగా తీర్చిదిద్దేలా చేసింది. ఇంటి ఆవరణంలోని రెండు గుంటల స్థలంలో 250కి పైగా పూలు, పండ్లు, కూరగాయల మొక్కలు పెంచుతూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు హుస్నాబాద్ పట్టణానికి చెందిన అన్నదమ్ములు లక్ష్మణ్‌రావు, కమలాకర్‌రావు. హుస్నాబాద్ మండలం అప్పటి తోటపల్లి, ఇప్పటి గాంధీనగర్ వీరి స్వగ్రామం. వ్యవసాయం లోనూ పత్తి, మిర్చి మొక్క జొన్న వేరుశనగ పంటలు పండించి ఆదర్శ రైతులుగా పేరుపొందారు. ఇంటికి పెద్ద యిన లక్ష్మణ్‌రావు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి రిటైర్ కాగా, అతని సోదరుడు కమలాకర్‌రావు వ్యవసాయంతో పాటు పాడి గెదెల పెంపకం చేపట్టి సైకిల్‌పై హుస్నాబాద్ వచ్చి ఇంటింటికి పాలుపోసే వాడు. మరో సోదరుడు పాపారావు వ్యాపార రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు.

రెండు గుంటల భూమిలో..

లక్ష్మణ్‌రావు 1993లో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసే సమయంలోనే హుస్నాబాద్ పట్టణం ఆరోవార్డు రావూస్‌కాలనీలోని తన ఇంటి ఆవరణలో ఉన్న రెండు గుంటల ఖాళీ స్థలంలో మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. మొదట కాగడ మల్లె మొక్కలను పెంచిన ఆయన మెల్లమెల్లగా అనేక రకాల పూలు, పండ్లు, కూరగాయల మొక్కలను పెంచుతూ వస్తున్నారు. 2012లో రిటైర్మెంట్ తర్వాత మొక్కల పెంపకంపై మరింత దృష్టి సారించారు. ఇక కమలాకర్‌రావుకు హుస్నాబాద్ పట్టణంలోని నాలుగో వార్డు బాలాజీనగర్‌లో నాలుగు గుంటల స్థలం ఉండగా రెండు గుంటల్లో ఇంటిని నిర్మించుకున్నాడు. మరో రెండు గుంటల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాడు. వివిధ రకాల పండ్లు, పూల మొక్కలు సాగు చేశాడు. బంధుమిత్రులు వీరి ఇంటి ఆవరణంలోని మొక్కలను చూసి ముగ్ధులైపోతున్నారు. కాసేపు సేద తీరితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.

రోజుకు రూ.300 ఆదాయం

ఇంటి ఆవరణలో పెంపకం చేపట్టిన కూరగాయలు, పూలతో రోజుకు రూ.300 వరకు ఆదాయం పొందుతున్నారు. పండించిన కూరగాయలు, పండ్లు, నిమ్మకాయలు, పూలను స్థానికంగా చిరు వ్యాపారులకు హోల్‌సేల్‌గా విక్రయించి ఆదాయం ఆర్జిస్తున్నారు. వీరి ఆదర్శవంతమైన సాగువిధానాన్ని గుర్తించిన పలు స్వచ్ఛంద సంస్థలు అవార్డులు అందజేశాయి. లక్ష్మణ్‌రావు ఉత్తమ రైతుగా అవార్డును అందుకున్నారు.

250కి పైగా మొక్కలు

20 ఎర్రచందనం చెట్లు, 100 వరకు యాలకులు, 30 వరకు రకరకాల గులాబీ, 38 రకాల కాగడ మల్లె, 29 గుండమల్లె, 30 తెల్లవాసన మల్లె, గోరింటా, వెయ్యివరాల చెట్టు, జాజీపూలూ, జామ, మామిడి, ముద్దమందారం లాంటి చెట్లతో పాటు టమాట, వంకాయ, బీర, కంది, కూరబచ్చెర, పాలకూర, తోటకూర, చుక్కకూర, బెండ,చిక్కుడు, గోరుచిక్కుడు తదితర కూరగాయలను సాగుచేస్తున్నారు. అంతేకాకుండా మామిడి, శ్రీగంధం, స్టార్‌ఫ్రూట్, ఆలుగడ్డ, ఉల్లి, ఎల్లిపాయ దానిమ్మ, నిమ్మ ఇలా దాదాపు 250 రకాలకు పైగా చెట్లు, మొక్కలు పెంచుతున్నారు. హుస్నాబాద్ పట్టణంలో విపరీతంగా కోతుల బెడద ఉండడంతో వాటి నుంచి మొక్కలను కాపాడుకునేందుకు ఇంటి చుట్టూ సోలార్ విద్యుత్ కంచెను ఏర్పాటు చేశారు.

ప్రకృతితో స్నేహం సంతృప్తినిస్తుంది



ఇంటి ఆవరణంలో పెంచిన మొక్కలతో ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుంది. ప్రస్తుతం 250కి పైగా మొక్కలు ఉండగా, వాటితో నిత్యం ఆదాయం పొందుతున్నాను. సీజనల్ కూరగాయలతో, పూలతో వచ్చే ఆదాయంతో ఇంటి అవసరాలు తీరుతున్నాయి. మా పిల్లలు సెలవుల సమయంలో ఇంటికి వచ్చినప్పుడు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- జనగామ లక్ష్మణ్‌రావు

శ్రమను మరిపిస్తున్నాయి..



వ్యవసాయంలో పడుతున్న శ్రమను ఇంటి ఆవరణలోని మొక్కలు మరిపిస్తున్నాయి. ఇంటి ఆవరణలోని పసుపు, అల్లం, ఆలుగడ్డ, వంకాయ, టమాటా తదితర పూలతో ఆదాయం పొందుతున్నా. ఈ డబ్బులు నిత్యవసర సరుకులు, ఇతరవాటికి ఖర్చు చేస్తున్నా. ఇంటికి రాగానే ప్రకృతి అందాలతో మనుస్సుకు ఎంతో హాయిగా ఉంటుంది.

-జనగామ కమలాకర్‌రావు

జాతీయస్థాయిలో మెరిసిన లక్ష్మీహంసిని



లక్ష్మీహంసిని సత్కరిస్తున్న ప్రధానాచార్యుడు

సిద్దిపేట కల్చరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : అఖిల భారతీయ చాత్ర నిబంధ ప్రతియోగిత (జాతీయస్థాయి వ్యాసరచనల పోటీలు)లో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్ విద్యార్థిని సత్తా చాటింది. విద్యా భారతి సంస్కృతి శిక్షా సంస్థాన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఐదో తరగతి చదువుతున్న కాసోజు లక్ష్మీహంసిని ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు మోతుకు నరేష్ కుమార్ విద్యార్థినికి ప్రశంసాపత్రం, షీల్డ్ ఇచ్చి సత్కరించారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ.10లక్షలు

- జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రకటన
- సమస్యపై సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి ఆరా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చేర్యాల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కొమురవెల్లి మల్లన్న ఆలయ కోడెలస్తంభం సమీపంలో డ్రైనేజీ సమస్యను రూ.10లక్షలు ఎస్‌డీఎఫ్ నిధులతో శాశ్వతంగా పరిష్కరిస్తామని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. నెలరోజులక్రితం పైప్‌లైన్ దెబ్బతిని మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్నది. మరమ్మతులకు ఆలయవర్గాలు మెటీరియల్ సమకూర్చినప్పటికీ నిధులలేమితో గ్రామపంచాయతీ అధికారులు పనులు చేపట్టలేదు. ఇరువర్గాల సమన్వయలోపంతో భక్తులు ఇబ్బందులుపడుతున్న విషయమై శనివారం ఆంధ్రజ్యోతిలో 'డ్రైనేజీ మరమ్మతు చేయించేది ఎవరు?' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ కొమురవెల్లి మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కొమ్మూరి ఎస్‌డీఎఫ్ ద్వారా రూ.10లక్షలు కేటాయించి డ్రైనేజీ పైపులైన్ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లోనూ డ్రైన్ సమస్య ఉత్పన్నకాకుండా పార్కింగ్ ప్రదేశం వరకు పనులు చేపట్టాలని సూచనలిచ్చారు.

కలెక్టర్ ఆరా

ఆంధ్రజ్యోతి కథనానికి సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయమై కొమురవెల్లి ఎంపీడీవో వర్మతో మాట్లాడారు. జీపీలో నిధులు లేవన్న కారణంగా మరమ్మతులు చేయలేదని, ఆలయవర్గాలు సహకరించడం లేదని తెలపడంతో ప్రతిపాదనలతో తనవద్దకు రావాలని సూచించారు.

మిల్క్ ఏజెంట్ల నిరసన



పెద్దశంకరంపేట, మార్చి 15(ఆంధ్రజ్యోతి): విజయ పాల కేంద్రం నిర్వాహకులు పెండింగ్ బిల్లులను చెల్లించాలని మిల్క్ ఏజెంట్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్దశంకరంపేటలోని విజయ పాల కేంద్రం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏజెంట్లు మాట్లాడుతూ ఇతర మండలాల్లోని ఏజెంట్లకు బిల్లులు చెల్లించారని, పెద్దశంకరంపేట మండలంలో మాత్రమే పెండింగ్‌లో పెట్టారన్నారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు.

తెల్లాపూర్‌ను 'తెలంగాణ' పురంగా మారుస్తాం : ఎంపీ



రామచంద్రాపురం, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : పోస్టల్ సేవలను మరింత విస్తరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన పోస్టాఫీసును ఆయన ప్రారంభించారు. జిల్లాలో పోస్టాఫీసుల ఏర్పాటుకు నిత్యం కృషి చేస్తున్నామన్నారు. తెల్లాపూర్ కమిషనర్ సంగారెడ్డి పోస్టాఫీసుకు ఎకరా స్థలం కేటాయించాలని కోరారు.మండలంలోని ప్రస్తుత తెల్లాపూర్‌ను 'తెలంగాణ పురం'గా మారుస్తామన్నారు. తెల్లాపూర్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలోనే ఈ గ్రామాన్ని తెలంగాణ పురంగా పిలువాలని తీర్మానం చేయించామన్నారు.

రైల్వే బ్రిడ్జిలను ఏర్పాటు చేస్తాం

ఆంధ్రజ్యోతిలో సోమవారం ప్రచురితమైన 'బ్రిడ్జి ఇరుకు దాటాలంటే బెరుకు' కథనానికి ఎంపీ స్పందించారు. అంబేద్కర్ కాలనీ రైల్వే క్రాసింగ్ వద్ద ఉన్న అండర్ బ్రిడ్జిని వరద నీరు వెళ్లేందుకు ప్రభుత్వం నిర్మించిదంటూ చెప్పుకు వచ్చారు. త్వరలోనే అక్కడ ట్రాఫిక్ నియంత్రణకు మరో అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజు, పీఏసీఎస్ ఛైర్మన్ బుచ్చిరెడ్డి, రాంబాబు గౌడ్ పాల్గొన్నారు.

ముగిసిన దశాబ్ది ఉత్సవాలు



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

వర్గల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : వర్గల్ కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే మహిళ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న దశాబ్ది ఉత్సవాలు శనివారం ముగిశాయి. ముగింపు వేడుకలకు హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ దండ రాజిరెడ్డి, మహాత్మా జ్యోతిబాపూలే గురుకులాల సంస్థల జాయింట్ సెక్రటరీ శ్యాంప్రసాద్‌లాల్, మెదక్ జిల్లా ఆర్సీవో గౌతంకుమార్ హాజరయ్యారు. వారికి విద్యార్థులు పూర్ణకుంభం, వేద పఠనంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రధాన ఆచార్యులు గడ్డం భాస్కర్, ఉప అచార్యులు గోవిందరావు, ఏజీవో లక్ష్మయ్య, గజ్వేల్ ఈశ్వర సాయి నర్సింగ్ హోమ్ వైద్యులు ఎలిశాల లింగం, శైలజా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వన దుర్గమ్మ సేవలో పాట్నా హైకోర్టు న్యాయమూర్తి



పాపన్నపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి శనివారం కుటుంబ సమేతంగా ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు పార్థివ శర్మ, శంకరశర్మ, ఈవో చంద్రశేఖర్ ఆలయ మర్యాదల ప్రకారం వారికి పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి దుర్గమ్మ తల్లికి అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ విశిష్టతను తెలిపారు. అడిషనల్ కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి న్యాయమూర్తిని శాలువా, పూల మాలలతో సత్కరించారు. వారి వెంట పాపన్నపేట ఎమ్మార్వో సతీష్, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో సాగాలి

- సీనియర్ సివిల్ జడ్జి జితేందర్



దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి జితేందర్

మెదక్‌అర్బన్, మార్చి15(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జితేందర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భవితా సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగ పిల్లలకు వీల్‌చైర్స్, వినికిడి యంత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగ పిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాధకిషన్, ఎంఈవో నీలకంఠం, సమ్మిళిత విద్యా సెక్టోరియల్ అధికారి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ యువత

- వికసిత్ భారత్ నమోదులో సిద్దిపేట యూత్ హవా
- దేశంలోనే అత్యధికంగా జిల్లా నుంచి వీడియోలు
- నేటితో ముగియనున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియ



సిద్దిపేట కల్చరల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు యువతను భాగస్వామ్యం చేయాలనే సదుద్దేశంతో రూపుదిద్దుకున్న కార్యక్రమమే వికసిత్ భారత్ పార్లమెంట్ కార్యక్రమం. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా అప్పటి వరకు దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలనే అంశాలు, యువత అభిప్రాయాలను పార్లమెంట్‌లో వెల్లడించే అవకాశం కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా కేంద్ర యువజన, క్రీడ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 27 నుంచి యువత నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నారు. నమోదు ప్రక్రియలో దేశవ్యాప్తంగా సిద్దిపేట నోడల్ జిల్లా యువత నుంచి విశేష స్పందన వస్తుంది. దేశవ్యాప్తంగా చూస్తే శనివారం వరకు 725 పైగా వీడియోలను యువత అప్లోడ్ చేసింది. రెండవ స్థానంలో 600కు పైచిలుకు వీడియోలతో తమిళనాడు కొనసాగుతుంది. ఆదివారంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుంది.

కళాశాలల భాగస్వామ్యం

దేశవ్యాప్తంగా 300 నోడల్ జిల్లాలు ఉండగా ఉస్మానియా పరిధిలో 4 నోడల్ జిల్లాలున్నాయి. అందులో సిద్దిపేట జిల్లా ఒకటి. మేడ్చల్ మల్కాజిగిరి, జనగాం, సిద్దిపేట జిల్లాలను కలిపి ఒక నోడల్ కళాశాలగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక కమిటీ నియమించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సునీత చైర్పర్సన్, నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించగా, కో ఆర్డినేటర్‌గా శ్రద్ధానందతో పాటుగా డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్, ఎన్‌వైకే కో ఆర్డినేటర్ ఈ కమిటీలో ఉన్నారు. అలాగే ఎన్‌ఎస్ఎస్ అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. ప్రతి సంవత్సరం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించేవారు. ఈ సంవత్సరం కళాశాలల భాగస్వామ్యంతో చేపడుతున్నారు.

20న నోడల్ డిస్ట్రిక్ యూత్ పార్లమెంట్

నోడల్ జిల్లా నుంచి వచ్చిన వీడియోలను కమిటీ స్క్రూట్నీ చేసి జిల్లా నుంచి 150 మందిని ఎంపిక చేస్తారు. ఎంపికైన వారితో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20న జిల్లా స్థాయి కాంపిటీషన్ ఉంటుంది. ఒకరోజు జరిగే ఈ కార్యక్రమానికి వివిధ రంగాల నుంచి ప్రముఖులు హాజరవుతారు. వారి సమక్షంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపై యువత మాట్లాడాల్సి ఉంటుంది. అందులో నుంచి 10 మందిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి జాతీయస్థాయికి పదిమందిని సెలక్ట్ చేస్తారు. వీరికి పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం ఉంటుంది.